




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 34 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 18 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :344 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 18 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# రసిక బాబు కథలు



పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

➡ జర్నలిజం ముసుగులో బ్రోతల్ వ్యాపారం

➡ తన వారపత్రికకు గత నెలలో పి.జి.ఆర్.ఐ రిజిస్ట్రేషన్

➡ గత ఐదు సంవత్సరాలుగా ఏటువంటి అనుమతులు లేకుండా నడుపుతూ...(పీడీఎఫ్ మాత్రమే ప్రింట్ మాత్రం లేదులేండి) అధికారులను ప్రక్క దోవ పట్టించిన రసిక బాబు యవ్వరం మా పాఠకుల కోసం వివరంగా...

➡ రసిక బాబు అండ్ కో గత ఐదు సంవత్సరాల గా ఎవరెవరిని ఎలా జర్నలిజం ముసుగులో వంచించింది వివరంగా...

➡ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును..? పోలీసు బాసులు ఎందుకు నీరుగార్చుతున్నారు..!

## ఏపిసోడ్–1

- పోలీసు అధికారులు అంతా రసిక బాబుకు స్నేహితులంటా..?
- రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?
- ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా, రసిక బాబు పై ఏందుకు కేసు నమోదు చెయ్యలోదో..?
- బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని వేడుకోలు
- కొత్తగా పోలీసు బ్రోకర్ గా అవతారం

వివరాలు 2లో..

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కేంద్రంగా జర్నలిస్టుగా ముసుగేసుకుని గత 5 సంవత్సరాలుగా రసిక రాజు ఓ నేర సామ్రాజ్యమే నిర్వహిస్తున్నాట్లు విశ్వసనీయ సమాచారం ఈ నేర సామ్రాజ్యనికి స్థానికం గా ఉన్న కొంతమంది పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని...అలాగే స్థానిక అధికార నాయకుడి పి.ఏ కూడా తన బిజినెస్ లో పార్టనర్ గా ఉన్నడని విశ్వాసనీయ సమాచారం. ఒక లోకల్ దిన పత్రిక ఎడిటర్ ను అంటూ ఇప్పటివరకు ఆ పత్రికకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేవు గత నెలలోనే వార పత్రికగా రిజిస్ట్రేసన్ వచ్చింది.రసిక బాబు చేస్తున్న దురాగతాలు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ ప్రత్యేక రిపోర్ట్ , తాడేపల్లి గూడెం, ఆగస్టు17:





# ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

## నేడు కేంద్రమంత్రులతో వరుస భేటీలు

- రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రధానంగా చర్చ
- సెమీకండక్టర్ యూనిట్ కేటాయించినందుకు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు
- గడ్కరీ, జైశంకర్ సహా ఆరుగురు కీలక మంత్రులతో భేటీ

రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించేందుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈరోజు రాత్రి ఆయన హస్తినకు బయలుదేరనుండగా, సోమవారం నాడు ఆరుగురు కీలక కేంద్ర మంత్రులతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం కల్పించడం, కొత్త ప్రతిపాదనలు అందజేయడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుం ది. వివరాల్లోకి వెళితే, సోమవారం జరగనున్న ఈ భేటీల్లో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్,

వివరాలు 2 లో

# జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

- అనంతపురం ఎమ్మెల్యే, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య వివాదం
- రోజా స్పందన
- అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపలేరంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్:టాలీవుడ్ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన నటించిన వార్–2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తామని అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించినట్టుగా వార్తలు రావడం... దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ భగ్గుమనడం తెలిసిందే. ఎన్టీఆర్ అభిమానులు అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసాద్ ఫ్లెక్సీలు ధ్వంసం

వివరాలు 2 లో

# అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం... రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన

- కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ
- ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ
- బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ
- తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
- ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం



హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది.

వివరాలు 2 లో

# జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

- జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ
- ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం


వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

వివరాలు 2 లో



# యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

- అలాస్కా భేటీ తర్వాత జెలెన్ స్కీకి ట్రంప్ ఫోన్ కాల్
- తమ భూభాగాన్ని వదులుకునేది లేదన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు
- వైట్ హౌస్ లో ట్రంప్ తో భేటీ కానున్న జెలెన్ స్కీ




హైదరాబాద్ పెన్ పవర్:ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో శనివారం అలాస్కాలో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో చర్చలు సామరస్య ధోరణిలో జరిగాయని ఇరు దేశాల అధినేతలు ప్రకటించారు. యుద్ధ విరమణకు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయనప్పటికీ శాంతి నెలకొల్పేందుకు పుతిన్ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. యుద్ధం ఆపేందుకు

వివరాలు 2 లో

# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జారండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

వివరాలు 2 లో



# ఈ దీపావళికి డబుల్ బోనస్

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం

వివరాలు 2 లో



# ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

- బీహార్ ఓటర్ల జాబితాపై ఈసీ వివరణను తోసిపుచ్చిన కాంగ్రెస్
- రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానం చెప్పలేదని జైరాం రమేశ్ విమర్శ
- ఈసీ అసమర్థత, పక్షపాతం బట్టబయలయ్యాయని తీవ్ర ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల

వివరాలు 2 లో



## ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

-మొదటి పేజి తరువాయి

సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది.

నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు.సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు.

"రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కొంతకాలంగా రాహుల్ గాంధీ, బీహార్ ఓటర్ల జాబితా విషయంలో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఈసీ కుమ్మక్కైందని ఆరోపిస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన మూడు రోజుల తర్వాత ఈసీ ఈ ప్రెస్ మీట్ పెట్టడం గమనార్హం. ఈసీ వివరణతో ప్రతిపక్షాలు ఏకీభవించకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

## జగన్ కు సవాళ్లు విసిరారు...
## గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

-మొదటి పేజి తరువాయి

చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై వైసీపీ మహిళా నేత రోజా స్పందించారు.

"ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి! సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు. వీళ్లు (టీడీపీ ఎమ్మెల్యే ప్రసాద్) చిన్న ఎన్టీఆర్ సినిమాలు ఆపేస్తాం అని బెదిరించడం చూస్తుంటే, అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపేస్తాం అన్నంత హాస్యాస్పదంగా ఉంది.

సినిమా బాగుంటే ఎవరూ ఏం చేయలేరు, ఎవరూ అడ్డుకోలేరు. సినిమా బాగాలేకపోతే ఎవరూ ఆడించలేరు. హరిహర వీరమల్లు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సులు చేసి, టికెట్లు ఫ్రీగా ఇస్తే కూడా వాళ్ల అభిమానులే థియేటర్లకు రాలేక ఏడుస్తూ ఆ సినిమాను ఎలా తిట్టారో మనం కళ్లారా చూశాం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాల్సింది... రాజకీయాలు రాజకీయల్లా చేయండి. సినిమాల విషయం సినిమావాళ్లు చూసుకుంటారు.

సినిమా ఫంక్షన్లలో జగన్ ను తిట్టడం, సవాళ్లు విసరడం చేస్తే... గేమ్ చేంజర్, హరిహరవీరమల్లు వంటి సినిమాలు ఏమయ్యాయో మనం కళ్లారా చూశాం. కాబట్టి, సినిమాను రాజకీయాన్ని మిక్స్ చేయొద్దు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు... ఆయన సినిమాలు చేసుకుంటున్నారు. ఆయన సినిమాలు ఎలా హిట్టవుతున్నాయి, ఆయన పెర్ఫార్మెన్స్ కు ఇంటర్నేషనల్ లెవల్లో ఏ విధంగా అవార్డులు వస్తున్నాయి అనేది మనం చూస్తూనే ఉన్నాం. కానీ, మైక్ లు ఉన్నాయని, పచ్చ చానళు ఉన్నాయని, తాము ఏం చెప్పినా వేస్తారని అనుకుంటే... చూసే జనం నవ్వుతారు" అంటూ రోజా పేర్కొన్నారు.

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...
## రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ'
## ఆరోపణలపై సీఈసీ స్పందన

-మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.

"ఎన్నికల సంఘం భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయాలని చూస్తే, మేము అలాంటి బెదిరింపులకు లొంగిపోమని స్పష్టం చేస్తున్నాం. పేద, ధనిక, వృద్ధులు, మహిళలు, యువత అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఈసీ నిర్భయంగా అండగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య తాము ఎలాంటి వివక్ష చూపబోమని, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తమ రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తించడంలో వెనకడుగు వేయబోమని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పారదర్శకంగా పనిచేస్తున్నారని, వారు ధృవీకరించిన పత్రాలు, వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు.

"క్షేత్రస్థాయిలో పార్టీలు నియమించిన ప్రతినిధులు ధృవీకరించిన విషయాలు రాష్ట్రస్థాయి లేదా జాతీయస్థాయి నేతలకు చేరడం లేదో, లేక వాస్తవాలను పక్కనపెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు.

కొందరు నేతలు ఓటర్ల ఫోటోలను బహిరంగంగా ప్రదర్శించడంపై సీఈసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
## మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.

మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# రసిక బాబు కథలు

- మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే గతంలో పంటపనులు చేసుకుని పసువులను మేపుకుని జీవనం సాగిస్తున్న రసికబాబు, అనంతరం బ్రోతల్ వ్యాపారం ప్రారంభిచాడని... అలా కొంతమంది జర్నలిస్టులతో పరిచయం పెంచుకుని తన దందాకు కాపు కాసేందుకు జర్నలిజాన్ని తన బ్రోతల్ వ్యాపారానికి అడ్డుగా పెట్టుకుని, తన సామాజిక వర్గానికి చెందిన కొందరిని బ్లాక్ మెయిల్ చేసి వారిని తన గుప్పిట్లో పెట్టుకుని, తనకు వారంతా మద్దతుగా ఉన్నారంటూ తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నియోజకవర్గాలతో పాటు రాజమహేంద్రవరంలో సుమారు 10 వరకు వ్యభిచార గృహాలు నిర్వహిస్తూ బాగానే సంపాదిస్తున్నాడని బాధితుల ద్వారా విశ్వానీయ సమాచారం..

ఎగ్జిబిషన్లలో దందాలు: జిల్లాలో జరిగే ఎగ్జిబిషన్లకు స్థలాలు కుదిర్చిస్తామంటూ యజమానులతో డీల్స్ చేసి, లోపాయికారీగా చివరికి వారికి ఆ అనుమతులు లేవు, ఇ అనుమతులు లేవు అంటూ వసూళ్ల దందాకు పాల్పడుతున్నాడని పలు ఆరోపణలు ఉన్నాయి... అధికారులు వీటిపై కూడా ఆరా తీస్తే అసలు డొంక కదులుతుంది.పోలీసు అధికారులు అంతా తనకు స్నేహితులు తాను ఎలా చేయమంటే ఎలా చేస్తారంటూ... అధికారులతో సన్నిహితంగా మెలుగుతూ పలువురును బెదిరిస్తూ, పోలీసు బ్రోకర్ పనులు కూడా చేస్తున్నాడని అతని బారిన పడి మోసపోయిన వారు అంటున్నారు, తనకు బాగా తెలిసిన ఒక మహిళను మాయమాటలతో లోపరచుకుని ఆమె భర్తకు దూరం చేశాడని ఆ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు నెలలు గడుస్తున్న అరెస్టు చేయకపోవడం పట్ల వాళ్ళ అనుమానాలకు తావిస్తుంది. తమకు వేరే దిక్కు లేక వ్యభిచారం చేస్తున్న తమ వద్దకు కొందరిని తీసుకువెళ్లి వారందరూ పోలీసులని చెప్పి బెదిరించి, బ్రోతర్ల వద్ద నుంచి వేలాది రూపాయలు దోచుకుపోతున్నాడని, ఇతని బారిన పడ్డవారు లబోదిబోమంటున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ రసిక బాబు దురాగతాలపై నిజాయితీ గల, ఓ అధికారితో విచారణ చేయించి రసిక బాబు చేస్తున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట చేయాలని పలువురూ రసిక బాబు బారిన పడినవారు కోరుతున్నారుకొత్తగా

పోలీసు బ్రోకర్ గా అవతారం : గత నెల లోనే రిజిస్ట్రేషన్ వచ్చిన తన పిడిఎఫ్ వార పత్రికను నిబంధనలకు విరుద్ధంగా దిన పత్రికగా చూపిస్తూ.. గత ఐదు సంవత్సరాల నుంచి తాను నడుపుతున్న పేపర్ దిన పత్రికగా నడుపుతూ, ఆ పత్రికతో అటు ప్రజలను, ఇటు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ. (పీడీఎఫ్ కాపీని మాత్రమే) "అధికారులు అంతా నా స్నేహితులు, నేను చెప్పిందే జరుగుతుంది" అని పోలీసు అధికారులతో సన్నిహితంగా తిరుగుతూ, పలువురిని బెదిరిస్తున్నాడని, కొత్తగా పోలీసు బ్రోకర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడని రసిక బాబు చేతిలో మోసపోయిన వారు చెబుతున్నారు...?

రసిక బాబు బాధితుల గోడు : తమకు వేరే దారి లేక ఈ వృత్తి లో ఉన్న తమను వ్యభిచార గృహాలకు, పోలీసుల పేరుతో వచ్చి బెదిరింపులకు గురైన బాధితులు "మాకు వేరే దిక్కు లేక కష్టాలు పడుతున్నాం, రసిక బాబు నుంచి మమ్మల్ని రక్షించాలి" అని వాపోతున్నారు. మోసపోయిన కుటుంబాలు, బ్లాక్ మెయిల్‌కు గురైన వ్యాపారులు, రసిక బాబు బారిన పడ్డ మహిళలు, అందరూ నిజాయితీగల పోలీసు అధికారుల జోక్యం కోరుతున్నారు.

రసిక బాబు అరెస్ట్ ప్రశ్నార్థకం: ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా రసిక బాబు పై నెలల తరబడి ఎందుకు అరెస్టు జరగలేదన్నది స్థానికంగా చర్చనీయాంశమైంది. దీనిపై డీఎస్పీ స్థాయి అధికారి ఇన్వెష్టిగేషన్ చేసారా లేదా అన్నది తేలాల్సి ఉంది..?జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?: రసిక రాజు ఆకృత్యాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంలేదు., స్టేషన్ లో ఉన్న అధికారులు

తమ స్టేషన్ పరిధిలోనే బాధితులను నయనో..భయానో...వంచించి వారిపైనే కేసులు పెడతాం..? అని అనడంతో బాధితులు చేసేది లేక వెనక్కు వెళ్లిపోతున్నారని విశ్వాసనీయ సమాచారం.. దీంతో రసిక రాజు చేస్తున్న ఆకృత్యాలు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లడంలేదని సమాచారం.

రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?: తనను తాను జర్నలిస్టుగా పరిచయం పెంచుకుని కొందరు నాయకులకు, అధికారులకు అమ్మయిలను పంపిస్తుండటంతో ఆ సంబంధాలు రసిక రాజును గట్టిగా కాపాడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**బాధితుల డిమాండ్** : బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని, లోకల్ పోలీసులతో కాకుండా నిజాయితీగల ఒక ఉన్నతాధికారి ఈ వ్యవహారంపై శాఖ పరంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రసిక బాబుకు అడ్డుకట్ట వేసి తమని రక్షించాలని కోరుతున్నారు.

## ఈ దీపావళికి డబుల్ బోనస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.

ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

## పవన్ కల్యాణ్ ను 'పొలిటికల్ తుఫాన్'గా అభివర్ణించిన రజనీకాంత్

**రజనీకాంత్ కెరీర్ కు 50 ఏళ్లు**

**శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ కల్యాణ్**

**నా ప్రియమైన సోదరుడు అంటూ తలైవా రిప్లయ్**

ఇద్దరు అగ్ర కథానాయకులు, ఒకరు సినీ ప్రపంచాన్ని ఏలుతున్న సూపర్ స్టార్, మరొకరు అటు సినిమా రంగంతో పాటు ఇటు రాజకీయాల్లోనూ కీలక శక్తిగా ఎదిగిన నేత. వీరిద్దరి మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన ఓ ఆత్మీయ సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజినీకాంత్ చేసిన ఓ ట్వీట్, దానికి పవన్ ఇచ్చిన వినమ్రమైన సమాధానం వారి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

రజనీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందుకు ప్రతిస్పందనగా రజనీకాంత్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కల్యాణ్ గారూ.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుడి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు. పవన్‌ను తలైవా 'పొలిటికల్ తుఫాన్' అని సంబోధించడం ఈ పోస్టులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

రజినీకాంత్ ప్రశంసలకు పవన్ కల్యాణ్ ఎంతో గౌరవపూర్వకంగా స్పందించారు. "గౌరవనీయులైన రజినీకాంత్ గారూ.. పెద్దన్న సమానులైన మీకు నమస్కారాలు. మీ ప్రేమపూర్వక మాటలకు, ఆశీస్సులకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వాటిని నా హృదయంలో ఎంతో గౌరవంతో పదిలంగా దాచుకుంటాను. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో, విజయాలతో మీ ప్రస్థానాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను," అని బదులిచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు ప్రముఖుల మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## జగన్ దేశాన్ని అవమానించారు...
## జాతికి క్షమాపణ చెప్పాలి

-మొదటి పేజి తరువాయి

స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.

జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

-మొదటి పేజి తరువాయి

పుతిన్ పలు షరతులు విధించారని తెలుస్తోంది.

ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్ లో మాట్లాడారు. యుద్ధ విరమణకు పుతిన్ ప్రధానంగా విధించిన షరతును ఆయనకు వివరించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్, రష్యా సరిహద్దుల్లోని డొనెట్స్క్ రీజియన్ ను తమకు వదిలివేయాలని, ఆ ప్రాంతం మొత్తాన్నీ స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ డిమాండ్ ను ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడికి వివరించగా.. తమ భూభాగాన్ని వదులుకునేందుకు జెలెన్ స్కీ ససేమిరా అన్నట్లు తెలుస్తోంది.

డొనెట్స్క్, లుహాన్ స్క్ ప్రాంతాల్లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలు. ఇక్కడ ఉక్కు, బొగ్గును తవ్వితీస్తున్నారు. భౌగోళికంగా ఈ ప్రాంతాలు ఉక్రెయిన్ లో అంతర్భాగంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఇందులో చాలా భాగం రష్యా ఆక్రమించింది. కేవలం 30 శాతం ప్రాంతమే ఉక్రెయిన్ అధీనంలో ఉంది. ఇప్పుడు ఈ భాగాన్ని కూడా స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేస్తున్నారు.

## ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

-మొదటి పేజి తరువాయి

విదేశాంగ మంత్రి జైశంకర్‌లతో లోకేశ్ సమావేశమవుతారు. అదేవిధంగా, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌లతో కూడా ఆయన భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను వారికి అందజేయనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఇటీవల రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌ను మంజూరు చేసినందుకు కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కలిసి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా మంత్రి లోకేశ్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్న విషయం తెలిసిందే.

## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ కు సీఎం చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి టీడీపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, సీపీ రాధాకృష్ణన్ ఎంతో అనుభవం ఉన్న రాజనీతిజ్ఞుడని, ఎంతో గౌరవనీయమైన నాయకుడని కొనియాడారు. దేశానికి ఆయన సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించారని ప్రశంసించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని టీడీపీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఎన్డీయే కూటమి భాగస్వామిగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయానికి తమ పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు.

# కుందలపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన



ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 17 :**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలం కుందలపల్లి గ్రామంలో సుమారు 1.1 కిలోమీటర్ పొడవుతో రూ.77.30 లక్షల వ్యయంతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ - గ్రామస్తులు తమ డ్రైనేజీ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, దానిపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మిగిలి ఉన్న రోడ్ల పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# గోదావరి శబరి వరదలపై జిల్లా కలెక్టర్ సమీక్ష చింతూరులో విస్తృత ఏర్పాట్లు



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 17:**రాబోయే గోదావరి శబరి వరదల ప్రభావం దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా ఐటిడిఏ చింతూరు ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఇప్పటికే వరదలపై ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక ఫ్లడ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన పిడిఎస్ బియ్యం రేషన్ దుకాణాలకు తరలించబడిందని తెలిపారు. ఆరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు శాశ్వత జనరేటర్లు అమర్చామని, 440 గర్భిణీ స్త్రీలను గుర్తించామని చెప్పారు. వరదల సమయంలో అవసరమైన అత్యవసర మందులు సిద్ధంగా ఉంచామని, అడ్వాన్స్ స్టాక్ బియ్యం కూడా నిల్వ చేశామని వెల్లడించారు.

ఫ్లడ్ రిలీఫ్ సెంటర్లలో బయో టాయిలెట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రెండు కంట్రీ బోట్లను వైద్య సిబ్బందికి కేటాయించామని, అదనంగా పది పెద్ద బోట్లు వినియోగించనున్నట్లు చెప్పారు. వరదల సమయంలో అవసరమైన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల కాంటాక్ట్ నంబర్లు సేకరించామని పేర్కొన్నారు. వరదకు సంబంధించిన సమాచారాన్ని మీడియా గ్రూపుల ద్వారా నిరంతరం అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 33.70 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు. ఈ రోజు రాత్రి నుండి మంగళవారం వరకు గోదావరి నీటి మట్టం మరింత పెరుగుతుందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేశారు. చింతూరు డివిజన్‌లో కొండ్రాజుపేట టేకులబోర్ రహదారి మూసుకుపోయిందని అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ చింతూరు ప్రాజెక్టు అధికారి విజ్ఞప్తి చేశారు.

అత్యవసర కాంటాక్ట్ నంబర్లు:
సబ్ కలెక్టర్ ఫ్లడ్ కంట్రోల్ రూమ్స్ 9490026397, 8121729228
ఐటిడిఏ చింతూరు వాట్సాప్ నంబర్ 97010 26397

# గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 17:**సీతానగరం మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. 21 గ్రామ పంచాయతీల్లో గల్లీకి ఒకటి, రెండు బెల్ట్ షాపులు చెప్పున ఉన్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాలు అధికంగా జరగడంతో మందుబాబులకు అడ్డాగా మారాయి. ఉదయం నుండి రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాప్‌లు లేవని అధికారులు చెబుతున్నా అది లెక్కల వరకే పరిమితం అవుతున్నాయి. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎంఆర్‌పి ధరకే విక్రయించేలా, కల్తీ మద్యం అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకులకు హద్దు లేకుండాపోతుంది. ఫలితంగా వారి వ్యాపారం మూడు క్వార్టర్లు.. ఆరు బీర్లుగా కొనసాగుతోంది. ఎనీ టైమ్ మద్యంగ్రామాల్లో అనాధికారకంగా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాల్లో కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటుపడి కనీసం కూలి పనులకు పోకుండా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. సీతానగరం మండలంలో ఉన్న మూడు మద్యం షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకొని వెళ్ళి ఒక మద్యం బాటల్ పై ఎమ్మార్పీ కంటే రూ.50 అదనంగా వసూళ్ల చేస్తున్నారు. సంబంధిత అధికారులు వసూళ్ల మత్తులో ఉండటంతో పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఉండడంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నియంత్రించాలని మహిళలు కోరుతున్నారు.

# అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రి లోకేష్ లను కలిసిన కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 17:**
పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి డా.నిమ్మల రామా నాయుడు ఇంట జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఆర్ టీ జి శాఖల మంత్రి నారా లోకేష్ తిరుగు ప్రయాణంలో ఆదివారం మధ్యాహ్నం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును విమానాశ్రయం లాంజ్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహ కిషోర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కలెక్టర్ వెంట ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్, డీఎస్పీ కే.రమేష్ బాబు తదితర అధికారులు ఉన్నారు. తదుపరి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ , అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడులు విమాన మార్గం ద్వారా హైదరాబాద్ వెళ్లడం జరిగింది.

# గ్రామపంచాయతీ పరిధిలో పునరుత్పాదక ఇంధన పథకాలను ప్రోత్సహించడానికి కృషి చేయండి.





-భీమడోలు పంచాయతీ కార్యదర్శి కే తనూజ

**ఏలూరు ఆగస్టు 17 పెన్ పవర్:** గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన పథకాలను ప్రోత్సహించడానికి, నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆదేశించిందని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కే తనూజ ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ సిబ్బందికి సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున పంచాయతీ కార్యాలయాల్లో...ప్రత్యేక గ్రామసభలను నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించిందని,

రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం జాతీయ పురోగతిని జరుపుకోవడానికి మాత్రమే కాకుండా, స్వచ్ఛమైన ఇంధన ప్రాప్యత, స్థిరత్వం మరియు సమగ్ర వృద్ధి చుట్టూ సమాజాలను సమీకరించడానికి కూడా అవకాశాన్ని అందిస్తుంది.

దీని ప్రకారం, పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు లక్ష్యాలు మరియు కార్యాచరణ అంశాలతో ప్రత్యేక గ్రామసభలను ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారన్నారు.ఈ ప్రత్యేక గ్రామసభలకు కీలకమైన కార్యాచరణ రూపొందించింది.పంచాయతీ నిర్ణయ్ అప్లికేషన్ ద్వారా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించాలని,పునరుత్పాదక ఇంధన పథకాల స్వీకరణను ప్రోత్సహించడానికి ఫోటోలు, వీడియోలు, నిమిషాలు మొదలైన వాటిని అప్‌లోడ్ చేయాలని,గ్రామసభకు ముందు టామ్ టామ్,ఇంటింటికీ ఆహ్వానం,అవగాహన శిబిరాలు మరియు ప్రదర్శనల ద్వారా సమాజాలను సమీకరించాలి.కేంద్ర పథకాలపై సూర్య ఘర్, పి ఎం కుసుం,జన్ మన్, బయోగ్యాస్, మెటీరియల్‌ను డిజిటల్ మరియు ప్రింట్ మీడియా ద్వారా వ్యాప్తి చేయాలని ఆదేశించిందని భీమడోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌరులకు సహాయం చేయడానికి రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ సమన్వయంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశాలను జారీ చేసిందన్నారు. రూఫ్‌టాప్ సోలార్ మరియు సోలార్ పంప్ పథకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం. అర్హత,డాక్యుమెంటేషన్‌ను అర్థం చేసుకోవడం.సౌర వ్యవస్థల కోసం 6% వడ్డీ రుణాలను పొందేందుకు స్థానిక బ్యాంకులతో సమన్వయంచేసుకోవాలని,రూఫ్‌టాప్
సోలార్ వ్యవస్థల కోసం డిమాండ్ అగ్రిగేషన్‌కు మద్దతు ఇవ్వండి మరియు ప్రధానమంత్రి,సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనను స్వీకరించడాన్ని ప్రోత్సహించాలని, సోలరైజేషన్ కోసం కమ్యూనిటీ మౌలిక సదుపాయాలను (గ్రామ్ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, వీధిలైట్లు గుర్తించడం.గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలలో జి పి.డిపి పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరాలని ఆదేశించింది.యుటిలిటీ నేతృత్వంలోని అగ్రిగేషన్ నమూనాల కోసం అర్హత కలిగిన గృహాలను గుర్తించడంలో ఎన్ ఆర్ ఈ డి కే ప్ కి సహాయం అందించాలని,పిఎం కుసుం కింద గ్రూప్-ఆధారిత సౌర ప్రాజెక్టుల కోసం భూమి సముపార్జన,లీజును సులభతరం చేయాలని సూచించిందన్నారు.పరిమిత ఎల్పిజియాక్సెస్ ఉన్న ప్రాంతాల్లో బయోగ్యాస్ లబ్ధిదారులను గుర్తించి శుభ్రమైన వంట ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని,పైన పేర్కొన్న అన్నింటి దృష్ట్యా, జిల్లా పంచాయతీ అధికారులు పైన పేర్కొన్న కార్యకలాపాలను కఠినంగా పాటించడం,నిశితంగా పర్యవేక్షిస్తారన్నారు. గ్రామ సభలలో ఈ విషయాలలో అవగాహన కల్పించాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు ఉన్నాయన్నారు.

# జిల్లాలో విద్యాసంస్థలకు ఒకరోజు సెలవు



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 17:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం (18వ తేదీ) ఒకరోజు పాటు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని హెచ్చరిస్తూ, విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

# కాకినాడ జిల్లాలో వర్షాల హెచ్చరిక

## ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం రద్దు

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 17:**ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమైన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో వచ్చే రెండు రోజులపాటు కాకినాడ జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు.ఈదురు గాలులు వీచే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే, సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని జాలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు తమ ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా ఈ నెల 18వ తేదీ (సోమవారం) కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు షన్మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పెదపాడు మండలంలో పారిశుద్ధ్య లోపం..

# వ్యాధుల భయం





**ఏలూరు ఆగస్టు 17 పెన్ పవర్ :** ఐదేళ్ల వైకాపా పాలన పాపం గ్రామీణ లకు శాపంగా మారింది. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి బుడగమయంగా మారాయి. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు, డ్రైన్లు మరింత అధ్వానంగా మారాయి. గ్రామీణ రోడ్లపై వర్షపు నీరు నిలిచి బురదమయంగా మారాయి. డ్రెయిన్ లలో మురుగు పేరుకుపోయి దోమల బెడద పెరిగింది. పలు గ్రామాలలో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సాధించాల్సిన పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

**పంచాయతీ ఖాతాల్లో నిధులు:**

మొన్నటి వరకు పంచాయతీలను నిధులు కొరత వెంటాడింది. బ్లీచింగ్,ఫాగింగ్, క్లోరినేషన్ వంటి చర్యలకు కూడా పైసా లేని పరిస్థితి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులు కూడా నేరుగా పంచాయతీ ఖాతాలకే జమ చేశారు. దీనికి తోడు వరద బాధిత పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ. లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిధులు అందుబాటులో ఉండడంతో వర్షపు నీరు బయటకు తరలించడం, ములుగు ముందుకు కదిలేలా కాలువలను శుభ్రం చేయించడం, వీధుల్లో చెక్క వ్యర్థాలను తొలగించే పనులు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉంది.

**వీరమ్మ కుంటలో**

పెదపాడు మండలం వీరమ్మ కుంటలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. గ్రామ పరిధిలోని పంపు హౌస్ వద్ద డ్రైనేజీలో ములుగు పేరుకుపోయి దుర్వాసన వెలువడుతోంది. గ్రామంలో స్మశాన వాటిక వద్ద ప్రధాన రహదారిపై సునక కళేబరం వారం రోజులుగా పడి ఉన్నా దానిని తొలగించకపోవడంతో అటుగా వెళ్లే వాహన చౌదకులకు ముక్కుపుటలు. పలు గ్రామాల్లోని కాలనీలలో జ్వరాలు తగులుతున్నాయి. నాయుదు గూడెం, వట్లూరు, రాజుపేట, కొనికి, పునుకొల్లు, తోట గూడెం, ఏపూరు, కలపర్రు, అప్పన్న వీడు, గ్రామాల్లోనూ పారిశుధ్యం పై దృష్టి సాధించాలి. జ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నిత్యం ఫాగింగ్ చేపట్టాలి. ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని మార్గదర్శకాలు జారీ చేసినట్లు డి ఎల్ పి ఓ చంద్రశేఖర్ పెన్ పవర్ బృందంతో చెప్పారు.

# ప్రముఖ దైవజనులు ప్రకాష్ మృతి

- క్రైస్తవ సమాజానికి తీరని లోటు
- పోలవరం నియోజకవర్గ పాస్టర్ల జెఏసి




**టి. నరసాపురం, పెన్ పవర్, ఆగస్టు 17** :ప్రముఖ దైవజనులు ప్రొఫెసర్ ప్రకాష్ గంటెల అకాల మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని పోలవరం నియేజకవర్గ పాస్టర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) కార్యదర్శి కురసం నిరీక్షణరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రకాష్ గంటెల మృతి ని పురస్కరించుకుని మండల పాస్టర్ల జెఏసి సెక్రటరీ బి. కిషోర్ ఆద్వర్యంలో ఆదివారం గురువాయిగూడెంలో నిర్వహించిన సమావేశంలో పాస్టర్లు ప్రకాష్ గంటెల మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కె. నిరీక్షణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ని గుంటూరుకు చెందిన ప్రకాష్ గంటెల అంతర్జాతీయ క్రైస్తవ వేదికలపై ప్రబోదకునిగా క్రైస్తవ సమాజాన్ని ఉజ్జీవ పరిచారని అంతే కాక సామాజిక సేవలతో పాటు ప్రొఫెసర్ గా పని చేశారని పలు డిబెట్లలో వక్తగా ప్రవరించిరని తెలిపారు. ఆయన గత ఆగస్టు 15న అనారోగ్యంతో మృతిచెందారని అటువంటి దైవజనున్ని కోల్పోవటం క్రైస్తవ సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని. కుటుంబానికి ఆదరణ కలగాలని ఆయన చేస్తున్న పరిచర్యలు కొనసాగాలని పాస్టర్ లందరూ వ్యక్తిగత ప్రార్థనలో, కుటుంబ ప్రార్థనలో, మందిరాల్లో ప్రార్ధనలో ప్రార్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెఏసి పాస్టర్లు బ్రదర్ జి. జ్ఞాన్ రాజు, టి. అకుల, ప్రసన్నరాజు, బి. రమేష్, కె. జాన్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావం. మండపేట లో వర్షం.



**మండపేట. పెన్ పవర్. ఆగస్ట్ 17** :తుఫాన్ ప్రభావం తో మండపేట లో ఆదివారం ఉదయం నుండి వర్షం పడుతుంది. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా ఉదయం కూలీ పనులకు వెళ్ళే సమయంలో వర్షం జోరుగా పడటం తో వారు ఇబ్బందులు పడ్డారు. అసలే పనులు ఉండటం లేదని వర్షం వల్ల ఉపాధి కోల్పోయామని చెప్పారు. గత ఆదివారం కావడం తో గాంధీనగర్ రైతు బజార్ , సర్దార్ వేగుళ్ళ వీర్రాజు మునిసిపల్ మార్కెట్ లో రద్దీ గా ఉంది. పాటి మీద, పెద్ద కాల్వ చేపల మార్కెట్ వద్ద చేపలు కొనుగోలు కు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చారు. కాగా డ్రైనేజీ వ్యవస్త అస్తవ్యస్తం గా ఉండటం తో మురుగు నీరు కొన్ని చోట్ల రోడ్ పై వచ్చింది. డ్రైన్ లలో విచక్షణ రహితంగా ప్లాస్టిక్ బాటిల్ లు పారవేస్తున్నారు. దీంతో అవి అడ్డు గా వుండి డ్రైన్ లో నీరు పారడం లేదు. జోరు వర్షం లో కూడా పారిశుధ్య కార్మికులు తడుస్తూ విధులు నిర్వహించారు.వర్షం లో విద్యుతూ స్తంభాలు వద్ద వెళ్ల కూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## గతంలో ఉన్న డ్రైనేజీని ఏర్పాటు చేయండి.

- ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి
- ప్రమాదాలకు గురి అవుతున్న వాహనదారులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.17**
మండలంలోని రేఖపల్లి గ్రామ సచివాలయం దగ్గరలో ఉన్న ప్రదాన రహదారిపై ఇటీవల కురిసిన బారీవర్షానికి రహదారిపై నీరుచేరు కోవడంతో అక్కడ పెద్ద పెద్ద గుంత లు ఏర్పాడాయి.గతంలో రహదారిపై కురిసిన వర్షపు నీరు పోవడానికి డ్రైనేజీ ఉండేది.ఆ డ్రైనేజీ పైగృహాలు కట్టడంతో అక్కడనుండి నీరు పోవడానికి దారిలేని పరిస్థితి ఏర్పడిం ది.ఈ రహదారిపై ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వాహనదారులు ఎ.పి.ఆర్.టి.సి.బస్సులు నిత్యం తిరుగు తూ ఉంటా యి.నీరునిల్వ ఉన్న ప్రదేశంలో వాహనదారు లకు ప్రమాదాలు జరుగు తున్నాయని,వాహనదారులు ఆరోపి స్తున్నారు.నీరునిల్వ ఉన్న ప్రదేశంలో మండల ప్రజ లకు ప్రమాదాలు జరగకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి డ్రైనేజీపై కట్టిన గృహాలను తొలిగించి,గతంలో ఉన్న డ్రైనేజీ నిఏర్పాటు చేయాలని,మండల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను కలిసిన చైర్ పర్సన్ రాణి.

**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 17:**రాష్ట్ర సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా ఎంపికైన మండపేట వైసిపి ఇన్చార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆదివారం కలిశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గారికిపదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బొకే ను అందించి సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమర్థులైన నాయకుడు తోట త్రిమూర్తులు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని పేర్కొన్నారు.



# పెదపాడు లో రైతు బజార్ లేక బేజారు





**ఏలూరు ఆగస్టు 17 పెన్ పవర్ :** మండల కేంద్రం పెదపాడు లో రైతు బజార్ ను లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి వినియోగంలోకి తీసుకురాలేదు. మొక్కుబడిగా స్టాళ్లను ఏర్పాటు చేసి వారంలోనే ఎత్తివేశారు. పరిసర గ్రామాల రైతులు కూరగాయలను తీసుకువచ్చి రోడ్లపైనే విక్రయిస్తున్నారు. పరిసర వ్యాపారస్తులు రైతు బజార్ స్టాళ్లలో కొయ్యలు పెట్టి వంటలు వండుకుంటున్నారు. కొంతమంది మందుబాబులకు అడ్డాగా మారింది. రైతు బజార్ ను వినియోగంలోకి తీసుకురావాలని వినియోగదారులు కోరుతున్నారు.

## కె గంగవరం జెడ్పీహెచ్‌స్కూల్ 2005-06 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 17:**కె గంగవరం మండలం గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఆంజనేయులు హాజరయ్యారు.అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు హరి గోపాల్ రావు, ఉపాధ్యాయులు రాఘవరాజు, ప్రదీప్, రామకృష్ణ, శ్రీనివాస్, నాగేశ్వరరావు ఈ సమ్మేళనంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.అలాగే తమ అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్తుకు ఉపయోగకరమైన సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా,అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## జీవో నంబర్ 137ను రద్దు చేయకుంటే ఆందోళన...




ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 17** :ఆర్టీసీ స్థలాన్ని లూలూ షాపింగ్ మాల్ కు కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 137ను రద్దు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ (ఇయు) జోనల్ ఆర్గనైజషన్ సెక్రటరీ కె.వి.వి.సత్య నారాయణ హెచ్చరించారు.అమలాపురం లారీ యూనియన్ ఆఫీస్ కార్యాలయంలో ఈయూ కోనసీమ జిల్లా అధ్యక్షుడు పలివెల సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది.విజయవాడలోని ఆర్టీసీకి సంబందించిన 415 ఎకరాల స్థలాన్ని లూలూ షాపింగ్ మాల్ కు కట్టబెట్టి దశాబ్దాలుగా ప్రజలకు అందిస్తున్న డిపోలో 200 బస్సులు,1100 ఉద్యోగులును ప్రజలకు దూరం చేసి బడా వ్యాపారస్తులకు దారాదత్తం చేయడం హేయమైన చర్య అన్నారు.జిల్లా అధ్యక్షులు సత్తిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి14 నెలలు గడిచినా డి ఎ బకాయిలు,12వ పి.ఆర్.సి.కమిషన్ వేస్తామని,ఐఆర్ కూడా ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు ఏవిధమైన చర్యలు చేపట్టక పోవడంపై ఈయూ తీవ్రంగా ఖండస్తుందన్నారు. సమావేశంలో ఈయూ జిల్లా సెక్రటరీ మేడిది శ్రీనివాసరావు,అమలాపురం డిపో సెక్రటరీ ఎస్ఎస్వి గణేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఆగస్టు 17** : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా పాకల గూడెం, ములగలంపల్లి, కొయ్యలగూడెం, అనంతరం పాలకొల్లులో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకల లో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో రాష్ట్ర అభివృద్ధి పురోగతిపై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# భక్తులతో కిక్కిరిసిన వాడపల్లి పుణ్యక్షేత్రం

## వెంకన్న సన్నిధి లో అష్టోత్తర సహస్రనామార్చన, నిత్యకళ్యాణంలో భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 17:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని కోనసీమ తిరుమల వాడపల్లి దివ్యక్షేత్రం ఆదివారం భక్తజనులతో కిక్కిరిసిపోయింది. ఏడు వారాల నోమును ఆచరించిన వేలాది మంది భక్తులు స్వామివారి సన్నిధిలోకి తరలి వచ్చి తమ ప్రతిజ్ఞలను పూర్తిచేసుకున్నారు.

ప్రతిధ్వనించిన గంటానాదాలు, ఘనంగా మ్రోగిన వేదమంత్రాలు, నిండైన భక్తిరసంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. అర్చకులు స్వామివారికి అష్టోత్తర సహస్రనామార్చన, నిత్యకళ్యాణం వంటి విశిష్ట సేవలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

భక్తుల కుటుంబ సమేతంగా వసంత మండపంలో పూజలు నిర్వహించగా, మరికొందరు భక్తులు స్వామివారి నామస్మరణలో తలమునకలయ్యారు. ప్రతి భక్తుడు స్వామి ప్రసాదాన్ని స్వీకరించి ఆత్మసంతృప్తిని పొందాడు. ఏడు వారాల కష్టసాధనకు ప్రతిఫలం దక్కినట్లుగా అనుభూతి చెందారు. ఆలయ అధికారులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ఏర్పాట్లు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈతకోటలో ఉచిత మెగా వైద్య శిబిరం





**రావులపాలెం,పెన్ పవర్ ఆగస్టు 17:** రావులపాలెంకు చెందిన ఎంబీ హాస్పిటల్, ఎ ఎస్ ఎల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈతకోట గ్రామంలో ఆదివారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నిర్వహించగా, గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.

ఈ శిబిరాన్ని నాగిరెడ్డి దుర్గారావు, వత్సవాయి బాబి రాజు, వెలుగట్ల రామకృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్యులు డాక్టర్ ఎమ్. సందీప్ రెడ్డి, డాక్టర్ ఎమ్. అనూష పర్యవేక్షణలో వైద్యుల బృందం శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

శిబిరంలో ఈసీజీ, రక్తపోటు, షుగర్, యూరిక్ యాసిడ్, రక్తపరీక్షలు వంటి సేవలు ఉచితంగా అందించగా, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య సేవలను గ్రామస్థులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెద్దలు బోడపాటి రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియాల రాము, బొరుసు సుబ్రమణ్యం, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సర్వతోముఖ వికాసానికి దిడ్డి సునీత కృషి అభినందనీయం.





**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 17:** చిన్నారుల సరతోముఖ వికాశానికి చిల్లంగి గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయురాలు దిడ్డి సునీతాగణపతి చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం చిల్లంగి పెరికల రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ అన్నమయ్య కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో చిన్నారుల సర్వతోముఖ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారులతో నిర్వహించిన వివిధ సాంస్కృత కార్యక్రమాలు అహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారం వారం క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం తమ విలువైన కాలాన్ని వెచ్చిస్తూ చిన్నారుల సర్వతోముఖ వికాస తరగతులు నిర్వహించడమే కాకుండా, హిందూయిజం పట్ల,భగవద్గీత పట్ల చిన్నారులకు తనదైన శైలిలో తరగతులు నిర్వహిస్తుండడం పట్ల పలువురు గ్రామ పెద్దలు ఈ సందర్భంగా సునీతను కొనియాడుతున్నారు. ఆదివారం నిర్వహించిన చిన్నారుల సర్వతోముఖ వికాస తరగతులకు గ్రామ పెద్దలు దిడ్డి సుబ్బారావు, రిటైర్డ్ కానిస్టేబుల్ సంగన వీరబాబు, తోపాటు,దిడ్డి మురళీకృష్ణ, గోడే బుజ్జి, పాల్గొని సునీతను అభినందించారు. క్లాసులు హాజరైన చిన్నారులకు గ్రామానికి చెందిన దిడ్డి సంతోష్ అల్పాహారం ఏర్పాటు చేశారు.

# నిధులు ఖర్చు నిర్మాణాల అసంపూర్తి

# నాడు నేడు భవనాల పరిస్థితి

**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 17:** పాఠ శాలల రూపు రేఖలు మార్చడం కోసం నాడు నేడు నిధులతో భవన నిర్మాణాలను ప్రారంభించిన చాలా చోట్ల నేటికీ పూర్తికాక పోగా నిధులు ఖర్చయిన సంఘటన వై రామవరం మండలం అప్పర్ పార్ట్ లో చోటు చేసుకుంది.

దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో పాఠశాల భవనాల నిర్మాణం కోసం నాడు నేడు పేరుతో నిధులు మంజూరు చేశారని స్థానికులు తెలిపారు తెలిపారు. కొందరు కాంట్రాక్టర్లు ఉపాధ్యాయుల వద్ద నుండి మెటీరియల్ ఖర్చులకోసం అని భారీగా నగదు తీసుకొని నిర్మాణాలను పూర్తి చేయలేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. అధికారుల నుండి నోటీసులు వచ్చాయని, వాటికి ఉపాధ్యాయులు లిఖిత పూర్వకంగా సమాధానం తెలియజేయడం జరిగిందని




అంటున్నారు. ఇంజనీరింగ్ అధికారి, కాంట్రాక్టర్ల వల్లనే నాడు నేడు భవన నిర్మాణాలు పూర్తి కాలేదని స్థానికులు అంటున్నారు. భవన నిర్మాణాలు పూర్తి కాకుండా నిధులు ఖర్చు చేసిన సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 17:**రైతుల ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మునికూడలి సొసైటీ చైర్మన్ సాని పిని వెంకటరామారావు అన్నారు, ఆదివారం మండలంలోని మునికూడలి గ్రామ సొసైటీకి నూతన త్రీ సభ్య కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, దీనిలో చైర్మన్ గా సాని పిని వెంకట రామారావు, చైర్ పర్సన్ గా మళ్లీ వెంకట సత్యనారాయణ, పెరుగు సత్యనారాయణ, బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు సొసైటీ నుండి ప్రభుత్వం అందించే అన్ని పథకాలను రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు రైతులకు అన్ని సమయాలలో అందుబాటులో ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో గద్దె వెంకటకృష్ణ చౌదరి (నల్లిని),టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మళ్లీ వీర వెంకట రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ గారపాటి వెంకట శ్రీనివాస్, మండల డైరెక్టర్ సెల్ ప్రెసిడెంట్ మల్లి మొగ్గల సూరిబాబు, టిడిపి 45వ బూత్ కన్వీనర్ యలమాటి రామకృష్ణ, టిడిపి ఎస్సీ సీనియర్ నాయకులు నేతుల జక్రయ్య, టిడిపి ఎస్సీ యూత్ ప్రెసిడెంట్ బడుగు



ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు బండి హరి విశ్వనాథం, టిడిపి స్కీం డైరెక్టర్ సాని పిని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,

# నరకానికి కేరాఫ్ జే.

# అన్నవరం ఏలేశ్వరం రోడ్డు ....





**అడ్డతీగల ,పెన్ పవర్, ఆగస్టు 17:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జే. అన్నవరం నుండి ఏలేశ్వరం రోడ్డు నరకానికి మార్గమవుతుందని, పలువురు వాహనదారులు బస్సు ప్రయాణికులు వాపోతున్నారు. దశాబ్దం నర కాలంగా ఈ రోడ్డుకు మోక్షం లేదు ,కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటినప్పటికీ జే.అన్నవరం నుండి ఏలేశ్వరం రోడ్డుకు మోక్షం కలగలేదు. వాహనదారులు ఈ గోతుల్లో పడిపోయిన సందర్భాలు, పెద్ద వాహనాలు రోడ్డు గోతుల్లో ఉండిపోయిన సందర్భాలు కోకోలలు, గత కొద్ది నెలలు క్రితం అట్టహాసంగా రంపచోడవరం, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ రోడ్డుపనులు మొదలు కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని, ఇప్పటికైనా ఈ రోడ్డుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పలువురు కోరుచున్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న అధికారులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 17:** రెండు సంవత్సరాల క్రితం వర్షాకాలం లో ఎడతెరిపిలేని వర్షాలు కురిసాయి. వీధులన్నీ జలమయం అయ్యాయి. ఎటు చూసినా కదలని వర్షపు నీటితో కలిసిన మురుగు నీరే. అప్పట్లో ఏలేశ్వరం నగర పంచాయతీ అధికారులు 6వ వార్డులో వర్షపు నీరు నిలిచిపోవడంతో సిసి రోడ్డుకు పెద్ద లోతైన గండి కొట్టి నీరు పోయేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఆ తర్వాత తవ్విన సిసి రోడ్డుకు ఏ విధమైన మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో ఆ వీధిలో రాకపోకలకు రెండు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతునే ఉన్నారు. ఆ వీధి వైపు ఆటో రావాలన్న, ఏ ఇతర వాహనం రావాలన్నా, ఆఖరికి ద్విచక్ర వాహనం రావాలన్న సాధ్యం కానీ రీతిలో సిసి రోడ్డుపై నగర పంచాయతీ అధికారులు తవ్విన పెద్ద కాలువ అడ్డంకిగా ఉంది. ఈ విషయమై వార్డు ప్రజలు నగర పంచాయతీ కమిషనర్ కు ఎన్నిసార్లు విన్నవించు కున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికే కాలువ గోతుల్లో పడి చాలామంది యాక్సిడెంట్లకు గురయ్యి ఆస్పత్రి పాలయ్యారు. అయినా ప్రజల ఆవేదన అధికారుల ముందు అరణ్య రోదనే అవుతుంది. ఆదివారం సాయంకాలం సీసీ రోడ్డుపై ఏర్పరిచిన కాలువ గుంతలో పడి కారు డ్యామేజ్ అయింది. కారులో పయనిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రస్తుతానికి కారు ఎటూ కదలలేని పరిస్థితిలో కాలువలో ఇరుక్కుపోయింది. ఇరుగు పొరుగువారు కారును బయటకు తీసేందుకు శాతం విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇకనైనా నగర పంచాయతీ అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి 6వ వార్డు ప్రజల రాకపోకలకు సీసీ రోడ్డు పై కాలువ గుంతలను పూడ్చి రహదారి సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి-ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 17:**నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు.వాతావరణం ప్రభావం చేత ఆయన జ్వరం బారిన పడినప్పటికీ హోరుగా కురుస్తున్న జోరు వానని సైతం లెక్కచేయకుండా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం.గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్థానిక సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం బీసీ రజకుల భవనం,సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు.నూతనంగా ఎన్నికైన సొసైటీల అధ్యక్షులు,డైరెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, మాజీ జెడ్పిటిసి కొయ్యలమూడి సుధారాణి,చిన్న బాబు దంపతులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 17:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సూచించారు. ఆదివారం జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సై రఘునాథరావు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, ఘర్షణలో పాల్గొనరాదని హెచ్చరించారు.




రానున్న వినాయక చవితి పండుగలో ఎటువంటి అసాంఘిక, అల్లర్లకు దిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం







**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు17:**రైతన్న సంతోషంతోనే దేశాభివృద్ధికి దోహదపడుతుందని రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కి మార్కెటింగ్ కార్యాలయం ఏర్పడిందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు.

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రాజశేఖరం మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కి అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ

అంబాజీపేట లో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఏర్పడిందని ఇప్పటి వరకు 12 మంది చైర్మన్ లు మార్కెట్ కమిటి ద్వారా రైతులకు సేవలు అందించి అభివృద్ధి చేసారన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ

కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కూటమి ప్రభుత్వం లో లభిస్తుందని దానికి నిదర్శనం నగరం, అంబాజీపేట మార్కెట్ కమిటిల ఏర్పాటే అన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయం కోనసీమ లో ప్రధాన్యత కలిగినదన్నారు. అనంతరం చైర్మన్ గా చిట్టూరి శ్రీ నివాస్, వైస్ చైర్మన్ గా కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ) పాలకవర్గ సభ్యుల తో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకముందు

అయినవిల్లి లంక నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, కొర్లపాటి వారి పాలెం

వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు పలు గ్రామాలకు చెందిన డైరెక్టర్లు సభ స్థలానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం మహోత్సవం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్,

వెనుకబడినవతరగతుల ఆర్థిక చైర్మన్ రెడ్డి అనంతకుమారి,

సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి

నీటి పారుదల శాఖ రాష్ట్ర డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, మోకా ఆనందసాగర్, నగరం మార్కెట్ చైర్మన్ పెనుమాల లక్ష్మీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు,బ నాయకులు మద్దాల సుబ్బారావు, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి సాయికృష్ణ

గూడాల ఫణి, సొసైటి త్రిసభ్యకమిటి చైర్మన్ అరిగెల సూరిబాబు, ఎం పి.టి.సి.

వాకపల్లి దొరబాబు నాయకులు

జెఎస్ ఆర్, నేదునూరి వీర్రాజు,

రవణం రాము, మైపాల తాతాజీ,

కొర్లపాటి గోపి, దంతులూరి శ్రీనురాజు, బోనం బాబి, చిన్నం బాలవిజయరావు, పెదపూడి శ్రీ నివాసరావు, వంగా చిన్నా, మేడిది శ్రీ ను అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 17 :** ఏపీయూడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దాపురం పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఐజేయూ సభ్యుడు రాకుర్తి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా తొలుత సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజేయు సభ్యుడు రాకుర్తి రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావు మాట్లాడుతూ 69 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పాత్రికేయుల హక్కుల పోరాటంతో పాటు, మీడియా ప్రమాణాలను మెరుగుపరిచి వృత్తి గౌరవాన్ని పెంపొందించేందుకు ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు అడపా వెంకట్రావు, ఉప్పలపాటి చంద్రదాస్ లను ఏపీయూడబ్ల్యూజే సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చవ్వాకుల ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎలిశెట్టి సత్యన్నారాయణ, గోవిందలపూడి సుబ్రహ్మణ్యం, బిక్కిన వెంకట్, శ్రీరామ్, వినాయక్, రాయవరపు వీరబాబు, బొదిరెడ్డి బుజ్జిబాబు, పెమ్మాడి వీరభద్రవర్మ, పి. సత్తిబాబు హాజరుకాగా ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఎం పోరాటం ఆగదు



**పోలవరం నిర్వాసితుల పునరావాసంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఘోర వైఫల్యం**

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 17:**పోలవరం ప్రాజెక్టు కోసం తమ భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ బ్రిట్టాస్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం చింతూరులో సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన వారు పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు.

ఎం.ఏ. బేబీ మాట్లాడుతూ పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైన పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం 33 వేల కోట్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోంది. కాలనీల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవు. నిర్వాసితులు దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాజ్యసభ, లోక్సభల్లో పాలకులను నిలదీస్తాం. గిరిజనులను సంఘటితం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.రాజ్యసభ ఫ్లోర్ లీడర్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, పోలవరం నిర్వాసిత కాలనీల్లో ఎక్కడ చూసినా నాసిరకం నిర్మాణాలే. మూడు సంవత్సరాల్లోనే స్లాబులు లీకేజీలు అవుతున్నాయి. తాగునీరు, విద్య, వైద్యం, రవాణా, ఉపాధి లాంటి కనీస అవసరాలు కూడా కల్పించని ప్రభుత్వం నిర్వాసితులపై మోసం చేసింది. గత వైసిపి, ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ కలిపి నిర్లక్ష్యానికి ఉదాహరణ అని ధ్వజమెత్తారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఎం పోరాటం ఆగదని, భూమి గిరిజన సమస్యలపై మరింత తీవ్ర ఉద్యమం తప్పదని నేతలు స్పష్టం చేశరు.

# టూరిజం అభివృద్ధి చేస్తే గిరిజన బిడ్డలకు ఉపాధి అవకాశాలు





**-జనసేన మండల అధ్యక్షులు ఎం.సాయికృష్ణ,**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.17:**టూరిజం అభివృద్ధి చేస్తే గిరిజన బిడ్డలకు ఉపాధి అవకాశాలు వస్తాయని,పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి పర్యాటక,సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ కు కలసి మండలంలోని వివిధ సమస్యలను జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,తెలియ జేశామంటూ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సాయికృష్ణ,మాట్లాడుతూ రాజమహేంద్రవరం జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ను కలవడం జరిగిందని,మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించామని వివరించారు.ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్ కు మునిగిపోతున్న ప్రజలకు వీలైనంత త్వరగా న్యాయమైన పునరావాసం,ఆర్.అండ్.ఆర్ ఇప్పించి ఆదుకోవాలని కోరామన్నారు.పాపికొండల పర్యాటక అభివృద్ధికి సహాకరించాలని,ద్వారా గిరి బిడ్డలకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని,కొండరెడ్డి చేతి వృత్తులను,బ్రతికించాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని విన్నవించానని తెలిపారు.పర్యాటక శాఖను ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి చేస్తే శ్రీరామగిరి దేవస్థానం అభివృద్ధికు తోడ్పాటు అందిస్తే గిరిజన నిరుపేద కుటుంబాలు ఎంతో స్వయం ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని సూచించానన్నారు.పర్యాటక మంత్రిగా మండలంలో పోచవరం బోట్ పాయింట్ ను సందర్శించా లని కోరానని వివరించారు.బోటు పాయింట్ వద్ద రాత్రి బసకు సంబంధించి హట్స్ ఏర్పాటు చేసేలా ఆలోచన చేయాలని తద్వారా గిరిజన కొండరెడ్లకు ఉపాధి కలుగు తుందని తెలియజేశానని చెప్పారు.శ్రీరామగిరి దేవస్థానం గుడి వరకు రహదారి వేయాలని సూచించానని పేర్కొన్నారు.అన్నవరం బ్రిడ్జి (చప్టా) కృంగిపోవడంతో 40 గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచి పోయాయని,నానా ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని,హై లెవల్ వంతెన బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరామని వివరించారు. సుమారు 40 గ్రామాల ప్రజల ఇబ్బందులు కూలంకుషంగా చెప్పానన్నారు.రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, మాట్లాడు తూ మండలంలో త్వరలో పర్యటన చేస్తానని,పాపికొండల పర్యాటక మరియు ఇతరసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే మండల స్థాయిలోజనసేన పార్టీ బలోపేతం కోసం నాయకులు, జనసైనికులు పాటుపడాలని చెప్పడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి,రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు,రాజమండ్రి అర్బన్ జనసైనికులు గోవర్ధనం సూర్య నాగేంద్ర,యూత్ నాయకులు లోకేష్,రవి,తదితరు లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం






**ఎపియూడబ్ల్యూజె 69వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా**

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 17:**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఎపియూడబ్ల్యూజె) 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతూరు రెవెన్యూ డివిజన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముందుగా గాంధీ విగ్రహం వద్ద యూనియన్ జెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టులు ఐక్యత నినాదాలు చేస్తూ ర్యాలీగా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తరువాత ఐటిడిఎ మీటింగ్ హాల్‌లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సమావేశంలో, డివిజన్‌లో మృతి చెందిన సభ్యులకు నివాళులర్పించారు. చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాలకు చెందిన 8 మంది సీనియర్ విలేకరులను దుశ్శాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. అదేవిధంగా



సమావేశానికి హాజరైన నాలుగు మండలాల జర్నలిస్టులందరికీ మెమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ఎపియూడబ్ల్యూజె ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఏజెన్సీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ వంటి అంశాలపై యూనియన్ కృషి చేస్తోందని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో మరింత కఠినమైన పోరాటం చేస్తామని డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పరిటాల వెంకట్, కోశాధికారి టి.రమేష్ విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు సి.హెచ్.విజయ్ కుమార్, ఎం.డి.సౌకత్, ఎం.సత్తిబాబు, బి.నాగేశ్వరరావు, కె.బాబురావు, డి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సేవలు మరువలేనివి-సిఐ నాయక్






**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 17 :**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటి వారే పాత్రికేయలని దేవరపల్లి సీఐ బి.నాగేశ్వర్ నాయక్ అన్నారు.ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక చెక్పోస్ట్ సెంటర్లో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు.అనంతరం అక్కడి నుండి ర్యాలీగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు.అక్కడి రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ నాయక్ మాట్లాడుతూ పాత్రికేయులు సమాజ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తూ ఉంటారన్నారు.వారంతా నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా జరిగిన విషయాలనే ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలన్నారు.అయితే విధి నిర్వహణలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులకు ఏ అవకాశం ఉందన్నారు.అయితే వాటిని అధిగమించి వీరు బాధ్యతతో వెలగడం అభినందనీయం అన్నారు.ఆయన వెంట గోపాలపురం,దేవరపల్లి ఎస్ఐలు మనోహర్,సుబ్రహ్మణ్యం ట్రైన్ ఎక్సైజ్ శివ గణేష్ నియోజకవర్గం లోని 4 మండలాలకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నారు.ఇదిలా ఉంటే అధికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంఘ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి తమ మానవత్వం చాటుకున్న పాత్రికేయ సోదరులను పలువురు అభినందించారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఘనంగా ఉట్టుకొట్టే కార్యక్రమం





**కిర్లంపూడి, పెన్ పవర్,ఆగస్టు 17 :** మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉట్టుకొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఉట్టుకొట్టే కార్యక్రమాన్ని ఎంతో శాస్త్రోత్కంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో శరకణం భద్రం, శరకణం తాతాజీ, పెంటకోట శ్రీరాములు,వేగి రామకృష్ణ,మళ్ల నాగు,బొడ్డేటి గణపతి, యల్లపు నానాజి,పాములు వీరబాబు,గౌతు చిన్న,దాడి పెదబుజ్జి,పెంటకోట సాయిబాబు,శరకణం సంతోష్, గ్రంధి చిట్టి,శివ తోపాటు కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# సిపిఎం బృందానికి ఘన స్వాగతం





**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 17:**పోలవరం నిర్వాసితుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా చింతూరులోకి చేరుకున్న సిపిఎం బృందానికి ఘన స్వాగతం లభించింది. ఆదివారం ఉదయం మారేడుమిల్లి నుంచి బయలుదేరిన సిపిఎం బృందం ఎర్రంపేట చేరుకోగానే పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సాదరంగా ఆహ్వానించారు. కొమ్ము డోలు నృత్యాలతో స్వాగతం పలికిన గిరిజనులతో పాటు స్థానిక కార్యకర్తలు నినాదాలతో ప్రాంతాన్ని మారుమ్రోగించారు. ఈ సందర్భంగా అఖిల భారత సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ తలపై సంప్రదాయ కొమ్మును ధరించడమే కాకుండా గిరిజనులతో కలిసి నృత్యంలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. తరువాత బృందం చింతూరు సెంటర్‌లో అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉద్యమ స్ఫూర్తిని మరొకసారి జ్వలింపజేశారు.

# ఏలేరు జలాశయానికి క్రమేపి పెరుగుతున్న వరద నీరు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 17:** ఏలేరు జలాశయానికి వరద నీరు పెరుగుతుంది. ఏలేరు పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ ఎగువన కట్టిన రిజర్వాయర్ల లో వరద నీరు సర్దుకుంటుంది. దీంతో ఇప్పటివరకు ఏలేరు కు వరద నీరు చేరలేదు. అయితే ఇటీవల కురుస్తున్న నిరంతర వర్షాలకు కొండ కాలువలు, ఏలేరు పరివాహ ప్రాంతాల్లో అంతర్గత జలాలు పెరగడంతో నీటి ప్రవాహం ఎక్కువైంది. దీంతో ఆదివారం ఉదయానికి ఏలేరు పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కేవలం 646 క్యూసెక్కుల వరద నీరు మాత్రమే ఇన్ఫ్లోస్ గా వస్తుంది. అలాగే పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పథకం రామవరం స్టేజ్-2 ద్వారా 1225 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏలేరు రిజర్వాయర్ లకి

పంపి చేయబడుతుంది. దీంతో రిజర్వాయర్లో ప్రతిరోజు 1871 క్యూసెక్కుల నికరజలాలు చేరుతున్నాయి. రిజర్వాయర్ లో 86.56 మీటర్ల స్థాయిలో 24.11 టీఎంసీల నీటి నిల్వల సామర్థ్యం గల రిజర్వాయర్లో ప్రస్తుతానికి 78.49 మీటర్ల స్థాయిలో కేవలం 17.95 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయి. కాగా ఏలేరు లెఫ్ట్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, డి సి ఆర్ స్లూయిజ ద్వారా 400 క్యూసెక్కులు, తిమ్మరాజు చెరువు కి 20 క్యూసెక్కులు, మొత్తానికి 620 క్యూసెక్కుల నీటిని అవుట్ ఫ్లోస్ గా విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. అయితే ఏలేరు పరివాహక ప్రాంతంలో ఏ విధమైన వర్షపాతం నమోదు కాలేదని అధికారులు వెల్లడించడం గమనార్హం.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**వైద్య శిబిరాన్ని సందర్శించిన మలేషియా రామకృష్ణ మఠం అధ్యక్షులు**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 17:**
రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో రంపచోడవరం గ్రామ శివారులోని సిరిగిందలపాడు లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిభిరం ను రామకృష్ణమఠం మలేషియా అధ్యక్షులు స్వామి సుప్రియనంద జీ మహారాజ్ సందర్శించి వైద్య శిబిర నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . వైద్య శిబిర నిర్వహణపై కొన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు . రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయనంద జీ మహారాజ్ పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించినారు. ఈ వైద్య శిభిరం లో వైద్య నిపుణులు డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ ఉమమహేష్. డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు .అవసరం అయిన వారికి 42మందికి రక్తపరీక్షలు, ఆరుగురికి థైరాయిడ్ పరీక్షలు, 09మందికి ఫిజియథెరపీ లు ముగ్గురికి ఇ.సి.జి లు, చేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. ఈ రోగులకు ,సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.



ఈ వైద్య శిబిరంలో వాలంటీర్లు దాసరి పెద్ద అప్పారావు, నాగిరెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు,

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత-రాంబాబు





**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 17 :**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అన్నారు.మండలంలోని రాజ్యంపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి మానవత సభ్యులు హాజరయ్యారు.గెడా పద్మ భాస్కర్ రావు దంపతుల మనవరాలు ప్రణవి ఓణీల కార్యక్రమానికి వీరు ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు.కార్యక్రమానికి వచ్చిన బంధువులకు నిర్వాహకులు ఏర్పాటుచేసిన 400 పండూరి మామిడి మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరి స్వార్థపరుల స్వార్థం కారణంగా పచ్చని చెట్లు మోడు బారిపోతున్నాయన్నారు.దాని కారణంగా స్వచ్ఛమైన గాలి లేక వాతావరణం కలుషితం అయ్యి ప్రజలు రోగాల బారిన పడటంతో పాటు పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని భాస్కర్ రావు లాంటి దంపతులను ఆదర్శంగా తీసుకుని పచ్చని మొక్కలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పెంచి పెద్ద చేయవలసిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ కోశాధికారి గెడా జోగేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షులు ప్రకాష్,ఉండవల్లి రామకృష్ణ,జుజ్జవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అతిరాస విభాగం అధ్యక్షునిగా ఇళ్ళ భాస్కరరావు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 17** :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అతి విభాగం అధ్యక్షులుగా మండలంలోని రేగులకుంట గ్రామానికి చెందిన ఇళ్ళ భాస్కరరావు నియమితులయ్యారు.ఇందుకు సంబంధించి పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు జారీ అయినట్లు ఆయన తెలిపారు.ఇదిలా ఉంటే గతంలో ఆయన పలుమార్లు రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు.అప్పట్లో రాష్ట్రం నలుమూలల పర్యటించి అతిరాస కులస్తుల సమస్యలను అడిగి నేరుగా తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి సైతం కృషి చేశారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి అతిరాసుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించడంలో సఫలం అయ్యారు.అయితే ప్రస్తుతం మళ్ళీ వైసిపి తరపున అతిరాస విభాగం అధ్యక్షులుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఇళ్ళ భాస్కరరావుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి,ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ,జడ్పిటిసి కే.లలిత తదితరులు అభినందనలు తెలియజేశారు.

# జన్మదినం - సేవకు ఒక అవకాశం కావాలి : ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 17:**"జన్మదినం అనేది కేవలం ఆనందం పంచుకునే రోజు మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా గడపాలి" అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు. ఆగస్టు 19 తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాధారణంగా జన్మదినాల సందర్భంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు పెట్టడం, వేడుకలు నిర్వహించడం సాధారణం అని గుర్తుచేసిన ఆయన, ఆ ఖర్చులను మానవతా కార్యక్రమాలకు మళ్లించాలని కోరారు. "పేద కుటుంబాలకు సహాయం చేయడం, విద్య కోసం పోరాడుతున్న పిల్లలకు అండగా నిలవడం, వృద్ధులకు తోడ్పడటం వంటి చిన్న చిన్న సేవా కార్యక్రమాలు సమాజానికి గొప్ప మార్పు తీసుకురాగలవు" అని సతీష్ బాబు సూచించారు.ప్రేమతో చేసిన చిన్న సహాయం కూడా ఒకరి జీవితంలో పెద్ద మార్పును కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ తరహా సేవా కార్యక్రమాలను ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని పిలుపునిచ్చారు. "జన్మదినం మనకే పరిమితం కాకుండా, మన చుట్టూ ఉన్నవారికి ఉపయోగపడే రోజు కావాలి. అదే నిజమైన వేడుక" అని ఎంపీ సతీష్ బాబు అన్నారు.

# మహిళల స్వయం ఉపాధి - ఆర్థిక పరిపుష్టికి కృషి : మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం, పెన్ పవర్, ఆగస్టు 17:**మహిళలు వృత్తి నైపుణ్య శిక్షణలు పొందడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే కాకుండా, తమ కాళ్లపై తాము నిలబడే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.రామచంద్రపురం లోని వి.ఎస్.ఎం. కళాశాలలో ఆదివారం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు గృహోపయోగ ఉత్పత్తుల తయారీపై నాలుగు రోజులపాటు జరగనున్న ఉచిత శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.తదుపరి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు "ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఏటా లక్షా 75 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దాలనే ఉద్దేశం ఉన్నదని తెలిపారు. మహిళా సంక్షేమానికి కట్టుబడి కూటమి ప్రభుత్వం దీపం, తల్లికి వందనం, స్త్రీశక్తి%-%ఉచిత బస్సు పథకాలు విజయవంతంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు.

మహిళలు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని సూచించిన మంత్రి, వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు పలు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని, మహిళలకు కుట్టుమిషన్లు, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి శిక్షణలు అందిస్తున్నామని వివరించారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల (ఎం ఎస్ ఎం ఈ) స్థాపనలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. చిన్న వయసులోనే భర్తలను కోల్పోయిన వితంతువులకు ముద్ర రుణాలు, ఎం ఎస్ ఎం ఈ సాయంతో చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, మహిళలకు సబ్బులు, షాంపూలు, లోషన్లు, టూత్‌పేస్ట్‌లు, లిప్‌బామ్‌లు తయారీపై బెంగళూరు నుంచి నిపుణులను తీసుకొచ్చి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 20 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని, త్వరలోనే మొబైల్ రిపేరింగ్, అగరబత్తి తయారీ వంటి కొత్త శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నామని వెల్లడించారు.ఈ శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మహిళలకు సూచించారు. మంత్రి సుభాష్ సహకారంతో ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిపుణురాలు ప్రియా జైన్ (బెంగళూరు), ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వుండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, వల్లు అర్జునరావు (ల్యాబ్ టెక్నీషియన్) తదితరులు పాల్గొన్నారు.మహిళల పట్ల సామాజిక బాధ్యతగా పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ సత్యంకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# రామచంద్రపురంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 17:**శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని రామచంద్రపురం పట్టణంలో యాదవ సంఘం ఘనంగా నిర్వహించింది. రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో స్థానిక యాదవ సంఘం పెద్ద సంఖ్యలో పాల్గొంది.రామచంద్రపురం యాదవుల వీధిలోని శ్రీకృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్వామివారి ఉత్సవ విగ్రహంతో కూడిన పల్లకీ శోభాయాత్రను బర్ల శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. భక్తుల భజన గీతాల నడుమ పట్టణ వీధుల గుండా ఊరేగింపు శోభాయ మానంగా సాగింది. "జై శ్రీకృష్ణ" అంటూ నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో యువత, సంఘం నాయకులు, భక్తులు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన శ్రీకృష్ణ యాదవ సంఘం కోఆర్డినేటర్ అమజాల శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, ఇతర సంఘం పెద్దలు మాట్లాడుతూ %-% "సర్వమానవాళి జగద్గురువు శ్రీకృష్ణ భగవానుని జన్మాష్టమి ఇంత వైభవంగా జరగడం ఆనందకరమని, ఇలాంటి వేడుకలు యువతకు ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందిస్తాయి" అని తెలిపారు.వేడుకల్లో పాల్గొన్న భక్తులు, సంఘం పెద్దలు శ్రీకృష్ణ భక్తి సందేశాన్ని విస్తృతంగా చాటి చెప్పుతూ పండుగను ఆహ్లాదకరంగా మార్చారు.

# చొప్పల్లి,గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**-వనవాసి కల్యాణ ఆశ్రమం డాక్టర్,శ్రీనివాసరావు**

**-మండల కస్టర్,కోనేటర్,ఐ.వి.వి.ప్రసాద్**

**విఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.17**

మండలంలోని చొప్పల్లి,గ్రామంలో ఆదివారం వనవాసి కల్యాణ ఆశ్రమం విశాఖపట్నం సంబంధించిన డాక్టర్,శ్రీనివాసరావు,మండల కోనేటర్, ఐ.వి.వి.ప్రసాద్,ఆద్వర్యం లో నూట యాభైమంది రోగులకు పరిక్షలు నిర్వహించి, తగిన మందులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్, శ్రీనివాసరావు మాట్లాడుతూ రోగులకు ఆరోగ్య సమస్యపై ఏదైనా పెద్ద ఆపరేషన్, చేయాలంటే విశాఖపట్నంలో వైద్య శాలో ఉచితంగా చేస్తారని,రోగులకు సహాయంగా వచ్చిన ఒక మనిషి,కి బోజనం సదుపాయం కూడా కల్పిస్తారని, తెలిపారు.ప్రతినెల పదహా రు పదిఏడు తేదీలలో ఉచిత వైద్య శిబరాలు జరుగుతాయని,వి.ఆర్.పురం గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని,కోరారు.ఈ కార్యక్ర మంలో రోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర కాపు ముఖ్య నేతలు తో రౌండ్ టేబుల్ సమావేశం





**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 17:** నియోజకవర్గం లోని ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామం లో జై కాపు సేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చినబాబు అధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రిటిష్ కాలం నాటి నుండి తక్కువ శాతం జనాభా ఉన్న సామాజిక వర్గాల చేతిలో అనగ తొక్కబడుచున్న కాపు సామాజిక వర్గాలకు న్యాయం జరగాలని అన్నప్పుడు ముందుగా మనం అందరం సంఘటీతం కావాలనీ ఎన్ని సంఘాలు పెట్టిన న్యాయం జరిగినప్పుడు కాపులే రాజ్యాధికారం సాధించాలనే ఉద్దేశంతో రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర కాపు ముఖ్య నేతలతో జరిగినది.కాపుల చిరకాల ఆశ కాపులను బీసీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించేవిషయంపై కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు విషయమై చర్చించ్చారు.కాపులు ఆరాధ్య దైవంమైన స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు మచిలీపట్నం కి వి ఎం రంగా జిల్లాగా పేరు పెట్టాలని ప్రభుత్వానికి తెలియపరిచారు. సీనియర్ పార్లమెంట్ సభ్యులు భోగిరాజు పట్టాభి సీతారామయ్య స్మార్క్ భవనమును నిర్మించేందుకు ఉన్న మచిలీపట్నం నగర కార్పొరేషన్ సమావేశంలో ఏర్పాటు చేసి యూనియన్ బ్యాంక్ త్వరగానే 40 కోట్లు ఇచ్చుటకు సిద్ధంగా ఉన్న అనుమతులు మంజూరుకు కాలయాపన చేయటం సమంజసం కాదని పోరాడుచున్న కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ కి జై కాపు సేన పూర్తి మద్దతు తెలుపుటకు నిర్ణయించారు.రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గం లో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నియోజకవర్గం లోని పెద్ద పెద్ద కమిటీ హాల్లో శుభ కార్యక్రమాలను చేసుకొనే స్థాయిలో లేని కారణమున నియోజకవర్గంలో కమిటీ హాల్ నిర్మించడం అత్యవసరమని చర్చించారు.కాపులకి ఇచ్చే లోన్లు ద్వారా మధ్యతరగతి కాపులు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు ద్వారా వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేల ద్వారా కాకుండా ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నారు. బిలో పావర్టీ లైన్ దిగువన ఉన్న కాపులకు పొందుతాయని కానీ పక్షాన స్థానిక ఎమ్మెల్యే అనునైననులకు వారికే దక్కుతాయని మరియు ప్రభుత్వం పేద కాపుల ఇచ్చే లోన్లు పొందిన వారికి వ్యాపారానికి,ఇండస్ట్రీలో వారికి శిక్షణ, ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. జండా వీరుడు తోట నరసింహనాయుడు విగ్రహాన్ని కోనేరు సెంటర్లో అధికారికంగా ఏర్పాటు చేయాలని చర్చించారు.సమావేశంలో చర్చించిన అజెండాలను కూటమి ప్రభుత్వానికి తెలియజేశారు.కాపులందరూ కూడా తమ హక్కుల కొరకు పోరాటం చేసి సాధించుకోవడానికి మరియు రాజ్యాధికారం సాధించడానికి ప్రయత్నించాలని సమావేశంలో తీర్మానించినారు.కూటమి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకుంటారని కోరుతున్నాము జై కాపు సేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవా చిన బాబు అన్నారు.ఈ సమావేశంలో బౌద్ధ గురువు బుద్ధిహీ కాపు జాతి గురించి ,కాపు చరిత్ర గురించి ఆయన చేసే ప్రయత్నానికి ఘన సన్మానం చేసినారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం బసవ చినబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు ముఖ్య నేతలు తోట చంద్రశేఖర్ , ఆరేటి ప్రకాష్ ,మాధవరపు శ్రీనివాస్ ,సూతి శ్రీనివాసు,పోలిశెట్టి బాబులు, నల్లా రెడ్డినాయుడు,మేడిద రాఘవులు,బచ్చు నవీన్, చవ్వాకుల తాండవ కృష్ణ కాపు నాయకులు పాల్గొన్నారు.

# పాడి గేద మృతి



టీ నర్సాపురం, పెన్ పవర్,ఆగస్టు 17:విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి. టి నర్సాపురం మండలం రైతు కొరివి ప్రసాద్ కే రామన్న పాలెం కు సంబంధించి పాడిగెద ఆదివారం మేత కోసం వెళ్ళిన సమయంలో ట్రాన్స్ఫారం దగ్గరలో ఉన్న వైరు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు ఉండొచ్చని రైతు స్వయంగా తెలిపారు.

# నిలిపివేసిన వికలాంగుల పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలి!

**సిపిఎం డిమాండ్..**



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు-17.** జిల్లాల వివిధ కారణాలను సాకుగా చూపించి సుమారు 2 వేల మంది వికలాంగుల పెన్షన్లను జిల్లాలో రద్దు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం పట్ల సిపిఎం పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది...ఆదివారం పార్వతీపురం సుందరయ్య భవనంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ...

ఎన్నికలకు ముందు ఆర్భాటంగా హామీల వర్షం కురిపించిన కూటమి నేతలు ఇప్పుడు పెన్షన్లు మరియు ఇతర సంక్షేమ పథకాలను కుదించేందుకు కుట్రలు చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని విమర్శించారు. తల్లికి వందనం, రైతు భరోసా, వికలాంగుల పెన్షన్లు వంటి పథకాలలో అనర్హుల పేరట నిజమైన అర్హత కలిగి, అనేక సంవత్సరాలుగా లబ్ధి పొందుతున్న వారిని కూడా సంక్షేమ పథకాలకు దూరం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లను రద్దు చేసే ఆలోచన మానుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు....

**కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం జరిగే**

**నిరసనలో పాల్గొనండి... సిపిఎం పిలుపు!**

పార్వతీపురం మన్యం జిల్లాలో వివిధ కారణాలతో సుమారు 2000 మంది వికలాంగులను పెన్షన్ లకు దూరం చేసి వారి జీవనాన్ని అగమ్య గోచరంగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రయత్నాలు ప్రారంభించిందని, ఈ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నామని ఈ నిరసన కార్యక్రమంలో లబ్ధిదారులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు...

ఈ మీడియా ప్రతినిదుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఇందిర, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు, బి వి రమణ, గొర్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శిగా బొబ్బిలి లక్ష్మణ్ నియామకం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగష్టు 17:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శిగా బొబ్బిలి లక్ష్మణ్‌ను నియమించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నన్ను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక శాసన సభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజుకి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు. "మీ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి నిబద్ధంగా పని చేస్తాను. పార్టీ తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతాను" అని బొబ్బిలి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

# నాడు గోతుల మయం....నేడు రోడ్లే మాయం...?



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, ఆగస్టు- 17,**

పార్వతీపురం పట్టణ బైపాస్ రోడ్డు దుస్థితిని చూసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇదేందిదిదని...! ఎద్దేవా చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం బైపాస్ రోడ్డులో ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల విషయంలో వైసీపీ, కూటమి పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గోతుల మయమైతే, కూటమి పాలనలో రోడ్లు ప్రయాణానికి పనికి రాకుండా పోయాయన్నారు. వైసిపి పాలెం లో బైపాస్ రోడ్ లో గోతులు ఉండేవని, కూటమి పాలనలో బైపాస్ రోడ్డు ఒకపక్క ప్రయాణాలు ఆగిపోయాయి అన్నారు. సంక్రాంతికి రోడ్లన్నీ పూర్తి చేస్తామన్న పాలకుల హామీలు... వినాయక చవితి వస్తున్న కానరావడం లేదన్నారు. ఎక్కడైనా అభివృద్ధి ముందుకు వెళుతుంది కానీ పార్వతీపురంలో మాత్రం అభివృద్ధి వెనకకు వెళుతుందని ఆరోపించారు. పార్వతీపురంలో అభివృద్ధి తిరోగమించటం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. సాక్షాత్తు జిల్లా కేంద్రంలో పరిపాలన కాన రావడం లేదన్నారు. ఆయా రోడ్లలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రయాణాలు చేస్తే వారికి ప్రజల సాధక బాధకాలు తెలుస్తాయన్నారు. బైపాస్ రోడ్డు దుస్థితి చూస్తే పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ, పార్వతీపురంలో మున్సిపాలిటీ ఉన్నా లేనట్లే అనిపిస్తోందన్నారు. బైపాస్ రోడ్డులో ఏర్పడిన పెద్దపెద్ద గోతులు వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రాత్రిపూట రోడ్డు గోత్రంలో పడి పలువురు గాయాల పాలవుతున్నారన్నారు. బైపాస్ రోడ్డు మీద నీరు చేరటం వలన ప్రయాణికులకు గోతుల అంచనా తెలియకపోవటంతో వాహనాలతో గోతుల్లో జారిపడుతున్నారన్నారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరం అన్నారు. ఇప్పటికే పలు వాహనాలు మరమ్మతులకు గురై నిలిచిపోయాయి అన్నారు. బైపాస్ రోడ్ లోని గోతుల్లో పడి ప్రయాణికులు మృత్యువాత పడకముందే చర్యలు చేపట్టాలని కోరారు.

- వైసీపీ పాలనలో రోడ్లకు గోతులు
- కూటమి పాలనలో ప్రయాణనికి లేకుండా పోయిన రోడ్లు..
- పార్వతీపురం బైపాస్ రోడ్డులో ఓవైపు నిలిచిన ప్రయాణాలు
- జిల్లా కేంద్రంలో కానరాని పరిపాలన..
- సంక్రాంతి పోయి వినాయక చవితి వస్తోంది ..
- బైపాస్ రోడ్డులో ఏర్పడిన గోతులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## గుంతలు మయంగా అరకు విశాఖ ఘాట్ రోడ్డు అవస్థలు పడుతున్న వాహన దారులు





**అనంతగిరి ఆగష్టు 17. పెన్ పవర్** అరకు నుంచి విశాఖ కు వెళ్లే ఘాట్ రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బ తిన్నాయని అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, టోకూరు సర్పంచ్ కిల్లో మొస్య అన్నారు వీరు ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. అరకు లోయ మండలం మొదలు కొని అనంత గిరి మండలం డముకు, బొడ్డ వరం వరకు ప్రధాన ఘాట్ రోడ్డు శిధిలావస్థకు చేరిందని, ప్రధానంగా అనంతగిరి మండలం సమీపం కొండిబ పంచాయతీ కేంద్రం సమీప మలుపు వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నిత్యం ప్రయాణికుల నానా అవస్థతలు పడుతున్నారని, నిత్యం వేలాది వాహనాలు అనేక ఇబ్బందులకు గురౌ తున్నారని, వాహనాలు కూడా గుంతలు దాటలేని పరిస్థితులు ఎదురౌతున్నాయని, నిత్యం వెళ్ళ కొద్ది పర్యాటాకుల వాహనాలు, స్థానికుల వాహనాలు రాక పోకలు సాగిస్తుంటారని, ఆరెండ్బి అది కారులకు నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహారిస్తున్నారని, గుత్తే దారుడు ఐదు సంవత్సరాలు నాణ్యత లోపం వస్తే మారా మత్తులు చేయించాలని, అధికారులు పట్టించుకోక పోవడం తో గుత్తేదారుడు బిల్స్ మార్చుకొని, జోబీలు నింపుకుంటున్నాని, ఇటువంటి గుత్తే దారున కు అధికారులు ఎందుకు ప్రోత్సహిస్తున్నారో ఎవరకి తెలియని పరిస్థితని, గుత్తే దారుడు నిత్యం గాటి ప్రయాణం చేస్తూనే ఉంటారని, కళ్ళు మూసుకొని ప్రయాణం చేస్తుంటరని వీరు ప్రశ్నించ్చారు. కొండిబగ్రామ సమీపంలో రెండు రోజుల పాటు 2,3 కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం

సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన సమాధానం లేక పోవడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ కి సంబంధిత అధికారుల పై పిర్యాదు చేయడం జరిగిందని

అనంతరం

అనంతగిరి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి మరమ్మతులు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తాత్కాలికంగా ఉపశమనం కల్పించడం జరిగింది.

ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టరు చిలకలగెడ్డ మొదలు కొని అరకు ఘాట్ రోడ్డు బల్లుగుడ వరకు శిధిలావస్థకు చేరిన రోడ్డు మరామ్మతులు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు గెమ్మెల, దేవన్న, పాంగి మద్దు, అనంతగిరి మండల సహాకార సొసైటీ మాజీ చైర్మన్ గుజ్జెల మద్దు సూధన్

గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుంబ్రిగూడలో భారీ వర్షం.





**దుంబ్రిగుడ పెన్, పవర్, ఆగష్టు 17:**మండలంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా మండల కేంద్రంలోని వీధి కాలువలు, రోడ్లు వర్షపు నీటితో నిండి జలమయంగా మారాయి. వ్యవసాయం సాగు చేసే రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# గిరి రైతులకు మొక్కలు పంపిణీ



**దుంబ్రిగుడ,పెన్ పవర్, ఆగష్టు 17:** ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని కంద్రం పంచాయతీ కొరంజిగూడ, దండగుడ ,సర్రాయు, ఉజ్జంగి గ్రామల్లో ఆదివారం స్థానిక పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కే హరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క రైతుకు 700 మొక్కలు చొప్పున 99 మంది లబ్ధిదారులకు 86 ఎకరాల్లో మొక్కలను పంపించేయడం జరిగిందన్నారు. వీటిని నాటుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, వార్డు సభ్యుడు పి లచ్చన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్ బి కళావతి ,గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో భారీ వర్షం స్తంభించిన జనజీవనం



**,పెన్ పవర్,ఆగస్టు 17:** ప్రధాన రహదారులు జలమయం. తూర్పు నియోజకవర్గం 12వ వార్డు



పెద్దగదిలి కొండవాలు ప్రాంతంలో విరిగిపడ్డ గోడ,13 వ వార్డు రామకృష్ణాపురంలో విరిగిపడ్డ ప్రహరీ గోడ.





## ట్రాఫిక్ నియంత్రణ వాహనాలు ప్రారంభించి సిఐ.



**అరకులోయ పెన్ పవర్ 17 :**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండలం పట్టణ కేంద్రంలో ట్రాపిక్ నియయంత్రణ ద్విచక్ర వాహనాలను ఆదివారం అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆలోచనతో అరకులోయాలో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని సదరు ట్రాఫిక్ ను నియంత్రించడానికి అరకు సర్కిల్ పోలీస్ స్టేషన్ కు మూడు కొత్త ద్విచక్ర వాహనాలు కేటాయించారు. ద్విచక్ర వాహనాలను ఆదివారం అరకు సర్కిల్ సిఐ ఎల్. హిమగిరి పచ్చ జెండా ఊపి ప్రారంబించారు. ఎస్ఐ జి. గోపాల్ రావు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సిఐ హిమగిరి మాట్లాడుతూ కొత్తగా ఇచ్చిన ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడతాయని పర్యాటక దృష్టిలో పెట్టుకొని పర్యాటకులను పోలిసింగ్ చేపడతామని మూడు కొత్త ద్విచక్ర వాహనాలను అరకు పోలీస్ స్టేషన్ కి కేటాయించేందుకు జిల్లా ఎస్పీకు వారు ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖలో భారీ వర్షం స్పందించిన జనజీవనం

ఎర్రిగెడ్డ ప్రాంతంలో పూడికతీత పనులను పరిశీలించిన: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 17:** విశాఖలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు కాలువలు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. స్తంభించిన జనజీవనం పొంగిపొర్లుతున్న ప్రధాన కాలువలు. భారీగా కురుస్తున్న వర్షాలకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను పరిశీలించి ఎన్ని ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి ఎన్ని పరిష్కరించారు అని ఆరా తీసి ,అనంతరం ఎర్రిగెడ్డ ప్రాంతంలో నిరంతరం జరుగుతున్న పుడికతీత పనులు ,పరిసరాలను పరిశీలించారు.ఎర్రిగెడ్డ లో వ్యర్ధాలను వెలికి తీసేందుకు ఏర్పాటు చేసిన మూడు స్క్రీన్లు సరిగా పనిచేస్తున్నది లేనిది పరిశీలించి నిరంతరం స్క్రీన్లు,%జుశ 200 ,జుశ%70 పనిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .తూర్పు



నియోజకవర్గం 12,13, వార్డుల లో పెద్దగదిలి, రామకృష్ణాపురంలలో కూలిన ఇంటి రక్షణ గోడలు.ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నయంత్రాంగం.





# పీఎం జన్మన్ హౌసింగ్ వ్యయం పెంచాలి

- రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే విడుదల చేయాలి
- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు
- బోనంగి చిన్నయ్య పడాల్

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 17 :-**పీఎం జన్మన్ హౌసింగ్ వ్యయం పెంచాల్సిందే లేదంటే మొండి గోడలేనని మిగులుతాయని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. ఆదివారం మండల కార్యదర్శి సాగిన చిరంజీవితో కలిసి లోతుగడ్డ పంచాయితీ తురతంపాడు గ్రామంలో ప్రధానమంత్రి జన్మన్ పథకంలో నిర్మిస్తున్న ఇ ల్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారితో కలిసి మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి లబ్ధిదారుల యొక్క బిల్లులు ప్రభుత్వం 25 కోట్లు ఆపివేయడం జరిగిందని గత్యంతరం పరిస్థితిలో ఐటీడీఏ ముందు ఆందోళన చేయవలసి వచ్చిందని అప్పుడు ప్రభుత్వం బిల్లులు విడుదల చేసిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 39వేలు రూ,, చెల్లించాలన్నారు. మొత్తం ఇల్లు నిర్మాణానికి. 2,39,000 చాలదని. రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తానన్న లక్ష రూపాయలు స్లాబ్ నిర్మాణం జరిగితే ఆ లక్ష



రూపాయలు చెల్లించబడదని మెలక పెట్టడాన్ని తప్పు పట్టారు. ఇల్లు నిర్మాణానికిఇప్పుడున్న వస్తువుల రేట్లు వంద రెట్లు పెరిగాయని ఇప్పుడు ఇస్తున్న ఈ డబ్బులు ఏ మాత్రం సరిపోదని ఇల్లు నిర్మాణానికి ఐదు నుండి పది లక్షలు పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 28 వేల మందిని గుర్తించి. 20వేలు మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేయడంపై మండిపడ్డారు. తక్షణ మిగిలిన 8 వేలు మంది కూడా అని ఇల్లులు ఇవ్వాలని అన్నారు. ఆదిమ జాతి పివి టీజీ గిరిజనులకు 50 కేజీలు బియ్యం ఇచ్చే అంత్యోదయ కార్డులను తీసివేసి పొట్టన కొట్టిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రమేష్. సుబ్బారావు. రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులు పై జాతీయ సెమినార్

మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సు

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 17 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈనెల 18,19వ తేదీలలో మేధోసంపత్తి హక్కులు ఆవిష్కరణలు మరియు సృజనాత్మకత అనే అంశములపై జాతీయ సదస్సు కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించ బడును. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ వై బాబ్జి సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది హాజరవు తున్నారు. ఈ కార్యక్రమాన్ని పి ఎం ఉష స్కీం ద్వారా జరుగుతున్న జాతీయ స్థాయి సెమినార్ కు మాజీ మంత్రివర్యులు శ్రీ పసుపులేటి

బాలరాజు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ బోటనీ ప్రొఫెసర్ డాక్టర్ బోడయ్య పడాల్ ప్రత్యేక అతిథిగా హాజరవుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. చింతపల్లి డిగ్రీ కళాశాల చరిత్రలో మొదటిసారిగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర, మరియు విద్యార్థులందరు పాల్గొని ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోనీ,ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.




# జోరువానలో లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 17:** భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.

పూర్ణ మార్కెట్,వెలంపేట, రామకృష్ణ జంక్షన్,జనతా బజార్,స్టేడియం,టౌన్ కొత్త రోడ్,జ్ఞానాపురం పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు.

యుజుడి సిబ్బంది, జోనల్ కమిషనర్,ఇంజనీరింగ్ అధికారుల తో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులు ఆయన సూచించారు.

జ్ఞానాపురంలో ఎర్రి గెడ్డ పరిస్థితిని స్వయంగా వెళ్లి పరిశీలించి,ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్థానిక కూటమి నేతలు అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వివిధ వార్డులో ఉన్న కూటమి నాయకులకు,కార్యకర్తలను అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లోతట్టు,కొండవాలు, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్య ఎదుర్కొన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

ప్రజలకు అత్యవసర సమయంలో సహాయం కోసం

9866192555.

7093246888

9441758030

పైన పేర్కొన్న నంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.



# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బోయిన కుమారి సూచన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 17:**రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి కోరారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే మాత్రమే బయటకు రావాలని, వాగులు, కాలువలు దాటేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉండడంతో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.వర్షాల కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు నీటిని మరిగించి చల్లార్చి తాగాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు తాకకూడదని, వర్షాలకు వాటిలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సూచించారు. వర్షాలపై నిరంతరం గమనిస్తూ ప్రతి గ్రామంలో పరిస్థితిని పర్యవేక్షించాలని, అలాగే అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.




# క్షత్రియ అంటే సహాయం చేసేవాడు





**-గాజువాక క్షత్రియ సంక్షేమ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**-గాజువాకలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

**గాజువాక : పెన్ పవర్ ,ఆగస్టు 17 :**విశాఖ జిల్లా గాజువాక శ్రీనగర్ డి మార్ట్ వద్ద గాజువాక క్షత్రియ సంక్షేమ సేవా సంఘం కార్యాలయాన్ని అధ్యక్షుడు సుబ్బరాజు, 73వ కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, క్షత్రియ కుటుంబం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలు అందరూ కలిసి గాజువాక క్షత్రియ సంక్షేమ సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నామని, ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభ పరిణామం అని తెలిపారు. క్షత్రియ కుటుంబం కష్ట సుఖాలలో పాలుపంచుకొని ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని సూచించారు. క్షత్రియులకు ఆరాధ్య దైవమైన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పాత గాజువాక జంక్షన్ లేదా వంటిల్లు జంక్షన్ లో ఏర్పాటు చేసి ఆ జంక్షన్ కు అల్లూరి సీతారామరాజు నామకరణం చేయాలని అన్నారు. ఈ విషయం పై రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళతామని తెలిపారు.

అనంతరం గాజువాక క్షత్రియ సంక్షేమ సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలు గా కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, అధ్యక్షుడు గా గురూజాల సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షుడు గా గణపతిరాజు రవివర్మ, కార్యదర్శి గా గుంటూరు రఘురామరాజు,సహాయ కార్యదర్శిగా వాడపల్లి రామచంద్రరాజు, క్యాషియర్ గా నంబూరి విశ్వనాథరాజు, సాంస్కృతిక కార్యదర్శి గా వాడపల్లి సూర్య సన్యాసిరాజు, ఐదుగురు సభ్యులను మహిళా అధ్యక్షురాలుగా కాకర్లపూడి సీతాదేవి, యూత్ అధ్యక్షుడిగా జి పి ఎల్ ఎన్ రాజు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కుటుంబ సభ్యులు సూచనలు సలహాలు అందించారు.

# 36 అడుగుల దుర్గమ్మ విగ్రహానికి భూమి పూజ



**గాజువాక:పెన్ పవర్ , ఆగస్టు 17** జీవీఎంసీ 71 వ వార్డు దుర్గానగర్ కొండపై కొలువైన దుర్గాదేవి ఆలయ సన్నిధిలో 36 అడుగుల అతిపెద్ద దుర్గమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు.ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.అర్చకులు నిర్ణయించిన సమయానికి కొబ్బరి కాయ కొట్టి నిలువెత్తు విగ్రహానికి శంకుస్థాపన చేశారు.దేశంలోనే ప్రప్రదంగా ఇంతటి విగ్రహం ఏర్పాటు కావడం గాజువాక ప్రాంత భక్తుల అదృష్టంగా భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కొండ పైభాగంలో మహిమాన్విత తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.కోరిన వరాలనిచ్చే కొంగు బంగారంగా పిలవబడే దుర్గమ్మకు నిలువెత్తు రూపం నిజంగా అపురూపమేనంటూ పలువురు భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.దాతలు కూడా ఈ మహోన్నత కార్యక్రమంలో తమవంతుగా సహకారాన్ని అందించాలనుకుంటే 9866313394 నంబర్ కు సంప్రదించాలని కోరారు .కార్యక్రమంలో ఆకుల అప్పలసూరి,రాయుడు వెంకటేశ్వరరావు,జ్యోతి,బద్దేటి అప్పలకొండ,మ%శీ%గమ్మ,పిట్టా వాసుదేవరెడ్డి,బృందావతి,అల్లు తిరుపతిరావు,అసిరమ్మ,కరకవలస గౌరీ ప్రసాదరావు,శారదా దంపతులు పాల్గొన్నారు



# బిగ్ బాస్ విన్నర్ ఇంటి పై బుల్లెట్ల వర్షం... కారణం చెప్పిన నిందితులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ హిందీ విన్నర్ ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. ఆదివారం (ఆగస్టు 17) తెల్లవారుజామున బైక్ లపై వచ్చిన దుండగులు గురుగ్రామ్ లోని సెక్టార్ 56లోని ఎల్విష్ ఇంటిపై దాదాపు 24 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సమయంలో కాల్పులకు పాల్పడింది తామేనంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది.అవును... ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. అయితే కాల్పుల జరిగిన సమయంలో ఎల్విష్ ఇంట్లో లేడు. కాల్పుల సంఘటన ఆదివారం ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య జరిగింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇందులోభాగంగా... గురుగ్రామ్ లోని ఎల్విష్ ఇంటికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించారు. ప్రాథమిక దర్యాప్తులో ఎల్విష్ ను బెదిరించడానికి కాల్పులు జరిగి ఉండవచ్చని తేలిందని సమాచారం. మరోవైపు ఎల్విష్ ఇంటి చుట్టూ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సమయంలో ఈ దాడులకు పాల్పడింది ఎవరో చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది! ఇందులో భాగంగా... ఎల్విష్ యాదవ్ ఇంట్లో కాల్పులు జరిపింది విదేశాల్లో ఉన్న ఇద్దరు గ్యాంగ్ స్టర్లు హిమాన్షు భావు, నీరజ్ ఫరీద్ పురియా అని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పేర్కొంది.ఈ సమయంలో రెండు తుపాకులతో పాటు "2020 నుండి భావు గ్యాంగ్" అనే టెక్స్ట్ ఉన్న ఈ పోస్ట్ లో, అక్రమ బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహిస్తున్నందున యూట్యూబర్ ఇంటిపై దాడి జరిగిందని పేర్కొంది. సోషల్ మీడియాలో అతడి లాంటి చీడపురుగులకు ఇదొక హెచ్చరిక అని, ఈ యాప్స్ ప్రమోట్ చేస్తే ఏ క్షణమైనా బుల్లెట్ దిగొచ్చని హెచ్చరిక జారీ చేసింది!

# మన అనుకుంటే ముంచేశారే.. ఎన్నికల కమిషన్ పై వైసీపీ రుసరుస



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై వైసీపీ తీవ్ర తర్జనభర్జన పడుతోంది. తమ పెట్టని కోటలకు బీటలు వారడం, ప్రధానంగా ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లభించకపోవడంతో ఘోర ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని వైసీపీ భావిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్నికల కమిషన్ వాటిని అడ్డుకుంటుందని, పోలింగు రోజు తమకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ ఆశించిందని చెబుతున్నారు. అయితే వైసీపీ ఆలోచనలను పూర్తి విరుద్ధంగా పరిస్థితులు నెలకొనడంతో ఘోర ఓటమి ఎదురైందని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ ఘోర ఓటమికి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు ఒక కారణమైతే ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన సాయం అందలేదని రగిలిపోతున్నారు. తాము కోరి తెచ్చుకున్న కమిషన్ ఇలా వ్యవహరించడమేంటని అంతర్గతంగా కుమిలిపోతున్నారని అంటున్నారు.

ప్రస్తుతం ఏపీ ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నీలం సాహ్ని రిటైర్ అయ్యాక ఎన్నికల కమిషనర్ అయ్యారు. అంతవరకు ఉన్న ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తో వైసీపీ తీవ్రంగా విసిగిపోవడంతో తాము చెప్పినట్లు పనిచేసే అధికారి కమిషన్ గా ఉండాలని కోరుకుందని నీలం సాహ్నిని నియమించారని అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తాము చెప్పినట్లు విన్న కమిషన్ ఇప్పుడు ఆ స్థాయిలో సహకరించడం లేదని వైసీపీ నేతలు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను ఉదాహరణగా చెబుతున్నారు. ఈ రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని తాము ఆధారాలతో ఫిర్యాదు చేసినా కమిషన్ పట్టించుకోలేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూడటం వల్ల అధికార పార్టీ నేతలు మరింతగా రెచ్చిపోయారని వైసీపీ నేతలు రగిలిపోతున్నారు. తాము ఏరికోరి తెచ్చుకున్న ఎన్నికల కమిషన్ ఇలా వ్యవహరిస్తారని అనుకోలేదని గుంటూరు జిల్లాకు చెందిన ఓ నేత బహిరంగ వ్యాఖ్యలు చేయడం విశేషంగా చెబుతున్నారు.తాము ఒకటి ఆశిస్తే, అందుకు విరుద్ధంగా పరిస్థితులు మారిపోవడం, ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లేకపోవడంతో చట్టబద్ధంగా పోరాడాలని వైసీపీ భావిస్తోంది. ముందుగా హైకోర్టులో ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రీపోలింగుకు ఆదేశించాలని పిటిషన్ వేసింది. అయితే ఎన్నికల కమిషన్ విధుల్లో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల కౌంటింగ్ కూడా పూర్తయి ఫలితాలను ప్రకటించారు. మాజీ సీఎం జగన్ స్వస్థలంలో ఎదురైన ఓటమితో తీవ్రంగా కుంగిపోతున్న వైసీపీ.. అధికార పార్టీ అక్రమాలు చేసిందని ఆరోపిస్తూ అసలు సజావుగా ఎన్నికలు జరగలేదని అంటోంది. తమ వాదనకు మద్దతుగా ఎన్నికల కమిషన్ నుంచి పోలింగ్ నాటి వీడియో క్లిప్పులు ఇవ్వాలని దరఖాస్తు చేసిందని చెబుతున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పక్క మండలాలు, నియోజకవర్గాలకు చెందిన వారు వచ్చి స్థానికుల పేరుతో ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని ఫొటోలు, వీడియోలు విడుదల చేసింది. అయితే వీటిని మార్ఫింగ్ చేశారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదే సమయంలో మాజీ మంత్రి అంబటి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియోను టీడీపీ ప్రస్తావిస్తోంది. పశ్చిమబెంగాల్ వీడియోను తీసుకువచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపణలను తిప్పికొడుతోంది. అయితే తమ వాదన కరెక్ట్ అని నిరూపించుకోడానికి ఎన్నికల కమిషన్ రికార్డు చేసిన సమాచారం తెప్పించుకోవడం ఒకటే మార్గమని భావించిన వైసీపీ.. పోలింగుకు సంబంధించి సమగ్ర వివరాలు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు చెబుతున్నారు.పోలింగు జరుగుతున్నప్పుడు నమోదు చేసిన వెబ్ కాస్టింగు సమాచారంతోపాటు పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరా రికార్డింగులు, పోలింగ్ అధికారి నమోదుచేసిన డైరీ, ఏజెంట్ల వివరాలు, ఫామ్-12, ఫామ్-32 వంటివాటిని ఇవ్వాలని కోరుతోంది. అయితే వైసీపీ ఇలా అడగడాన్ని గొంతెమ్మ కోర్కెలుగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని, ఎక్కడైనా అల్లర్లు, మూకదాడులు జరిగితే మీడియాలో వచ్చేది కదా? అంటూ టీడీపీ ప్రశ్నిస్తోంది. వైసీపీకి సొంత మీడియా ఉన్నా, ఎక్కడా అల్లర్లు, అక్రమాలు జరిగినట్లు రికార్డు కాలేదని, ఎన్నికల కమిషన్ వీడియోల్లో కూడా ఇదే కనిపిస్తోందని అంటున్నారు. అయితే తమ ఓటమిని అంగీకరించని వైసీపీ, ఎన్నికల కమిషన్ నుంచి తీసుకున్న సమాచారంతో ఏం చేయనుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# సోమవారం ద్వై, శుక్రవారం త్రై.. ఈసారి కాకపోతే పరిస్థితి?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ - రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిరామంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ఇప్పటికే అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశం అంశం తెరపైకి వచ్చింది.

అవును... ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఆగాలని అటు అగ్రరాజ్యంతో పాటు ఇటు యూరోపియన్ కంట్రీలు బలంగా కోరుకుంటున్నాయి. ఈ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సోమవారం ట్రంప్ తో భేటీ అవ్వనున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సమయంలో... ఫిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ లేదా నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే జెలెన్ స్కీతో పాటు రావచ్చని పొలిటికో నివేదించింది. స్టబ్, రుట్టే ఇద్దరూ ట్రంప్ తో సత్సంబంధాలను కొనసాగిస్తూ దౌత్యపరమైన బఫర్ లుగా వ్యవహరిస్తారు. ఈ సమయంలో ట్రంప్ – జెలెన్ స్కీల మధ్య ఎలాంటి ఘర్షణ జరగకుండా నిరోధించడం వీరి పని అని అంటున్నారు.

**త్వరలో త్రైపాక్షిక భేటీ!:**

అటు పుతిన్ తో భేటీ ముగిసిన అనంతరం సోమవారం జెలెన్ స్కీతోనూ చర్చలు జరగనున్న నేపథ్యంలో... త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం గురించి ట్రంప్ జెలెన్ స్కీ ఫోన్ లో మాట్లాడుకొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశాన్ని ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్లు ఆ దేశ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని పుతిన్ తో సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం.

ఇదే విషయంపై జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. సోమవారం ట్రంప్, జెలెన్ స్కీల మధ్య సమావేశం జరిగిన అనంతరం ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశాం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

కాగా.. ఉక్రెయిన్ తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి ఒప్పంద ఫలితమూ రాలేదు కానీ... చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. సమావేశం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్ స్కీ చేతుల్లోనే ఉందని అన్నారు.

# షాకింగ్... మ్యూజిక్ సిస్టంలో బాంబు... ప్రేమించిన మహిళ భర్తకు గిఫ్ట్!

**హైదరాబాద్ పెన్ పవర్:** కాలేజీ రోజుల్లో ఓ వ్యక్తి, ఒక అమ్మాయిని ప్రేమించాడు.. అయితే, అది కాస్తా వన్ సైడ్ లవ్ గానే మిగిలిపోయింది. ఈ క్రమంలో సదరు యువతికి ఇటీవల వివాహం జరిగింది. ఈ సమయంలో తాను ప్రేమించినామె భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిందితుడు కుట్రపన్నాడు. అందుకు అతడు ఎంచుకున్న దారి.. మ్యూజిక్ సిస్టంలో స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, ఆ మహిళ భర్తకు బహుమతిగా పంపడమే.అవును... ఛత్తీస్ గఢ్ కు చెందిన 20 ఏళ్ల ఎలక్ట్రీషియన్.. మ్యూజిక్ సిస్టమ్ స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, తాను ప్రేమించిన మహిళ భర్తకు బహుమతిగా పంపాడని పోలీసులు ఆదివారం తెలిపారు. నిందితుడు ఆన్ లైన్ ట్యుటోరియల్స్ ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేసి, ప్లగిన్ చేసినప్పుడు పేలిపోయేలా దానిని రూపొందించాడని తెలిపారు. అతని గూగుల్ హిస్టరీ ఈ విషయాన్ని బహిర్గతం చేసిందని అన్నారు.



దీంతో... ఈ కేసులో ప్రధాన నిందితుడు వినయ్ వర్మతో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఖైరాఘర్ - చుయిఖాదన్ - గండాయ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) లక్ష్య శర్మ తెలిపారు. మిగిలినవారు... పరమేశ్వర్ వర్మ (25), గోపాల్ వర్మ (22), ఘసిరామ్ వర్మ (46), దిలీప్ ధీమార్ (38), గోపాల్ ఖేల్వార్, ఖిలేష్ వర్మ (19)గా వెల్లడించారు.మూడు, నాలుగు రోజుల క్రితం నకిలీ ఇండియా పోస్ట్ లోగోతో అందంగా గిఫ్ట్ ప్యాక్ చేయబడిన అనుమానాస్పద పార్శిల్ డెలివరీ చేయబడినప్పుడు ఈ కుట్ర వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆ పార్శిల్ అఫ్సర్ ఖాన్ పేరు మీద వచ్చిందని.. ఆయనను లక్ష్యంగా చేసుకునే పంపించారని.. అయితే ఆ పార్శిల్ అనుమానాస్పదంగా ఉందని గుర్తించిన ఖాన్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడని తెలిపారు.ఈ సమయంలో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ ఆ ప్యాకింగ్ ని పరిశీలించగా... కొత్త స్పీకర్ లోపల సుమారు 2 కిలోల ఐఈడీని దాచిపెట్టినట్లు కనుగొన్నట్లు ఎస్పీ తెలిపారు. ఆ ఐఈడీకి కరెంట్ సప్లై అవ్వగానే పేలిపోయేలా అది రూపొందించబడిందని తేలిందని తెలిపారు. ఇందులో జెలటిన్ స్టిక్స్ ను ప్రాథమిక పేలుడు పదార్థంగా ఉపయోగించారని వెల్లడించారు.

వాస్తవానికి ఎలక్ట్రీషియన్ అయిన వర్మ.. స్పీకర్ ను కొనుగోలు చేసి ఆన్ లైన్ ట్యుటోరియల్ లను ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేశాడని.. అతని మొబైల్ ఫోన్ లోని గూగుల్ హిస్టరీలో "పోలీసులకు దొరక్కుండా బాంబుతో ఒక వ్యక్తిని చంపడం ఎలా? " అనే విషయం సెర్చ్ చేసినట్లు ఉందని ఎస్పీ శర్మ తెలిపారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్..! ఒక్కసారిగా ఉలిక్కిపడిన హైదరాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:** భాగ్యనగరంలో మైనర్ల అక్రమ రవాణా ముఠాల దారుణాలు మరోసారి బయటపడ్డాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 15 ఏళ్ల బాలిక ఆరు నెలలుగా దళారుల చెరలో మగ్గుతున్నది. చివరికి ధైర్యం చేసి బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లోకి చేరి తన వేదనను వెల్లడించింది.

**మాయమాటలతో వలలోకి**

ఢాకాకు చెందిన రూపా అనే మహిళ పర్యటన పేరుతో భారత్‌కి తీసుకెళ్తానని నమ్మబలికిందని బాలిక పోలీసులకు తెలిపింది. బోటులో సరిహద్దు దాటి, రైలు మార్గంలో హైదరాబాద్ చేరుకున్న తరువాత ఆమెను 20 వేలకు అమ్మేశారు. దీంతో బాధితురాలు బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడింది.

**హోటళ్లలో బలవంతం**

దళారులు హోటళ్లలో కస్టమర్లకు దగ్గరకు తీసుకెళ్లేవారని బాలిక చెప్పింది. మహమ్మద్ సమీర్ అనే వ్యక్తి తరచూ తనను కస్టమర్ల దగ్గరికి తీసుకెళ్లేవాడని వివరించింది. ఒక సందర్భంలో పోలీస్‌స్టేషన్ కనిపించగానే పరుగెత్తి లోపలికి చేరి సహాయం కోరిందని వివరించింది.

**బాలిక ధైర్యం.. ముఠా ఆగడాలు బహిర్గతం**

చెల్లుబాటు అయ్యే పత్రాలు లేవనే భయంతో ఇంతకాలం నోరెత్తలేదని, జైలుకు పంపుతారేమోనని కలవరపడ్డానని బాలిక పేర్కొంది. కానీ చివరికి చేసిన ప్రయత్నం ముఠా ఆకృత్యాలను బట్టబయలు చేసింది.

**తల్లిదండ్రుల అన్వేషణలో పోలీసులు**

బంగ్లాదేశ్‌లో ఆమె తల్లిదండ్రులను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ లో ఇటీవలి కాలంలో మైనర్ల అక్రమ రవాణా విపరీతంగా పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**పెరుగుతున్న ముప్పు**

రాజ్యసభలో సమర్పించిన గణాంకాల ప్రకారం, ఇటీవల 1,301 మంది మైనర్లు హైదరాబాద్ లో అక్రమ రవాణాకు గురయ్యారు. నకిలీ గుర్తింపులతో బంగ్లాదేశ్ నుంచి వలసలు జరుగుతున్నాయని అధికారులు ధృవీకరించారు. అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక దాడులు జరుగుతున్నా ఈ ముఠాలు నియంత్రణలోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**కఠిన చర్యలే మార్గం**

ఈ ఘటన మరోసారి చాటింది. మైనర్ల రక్షణ కోసం కఠిన పర్యవేక్షణ, ప్రజల సహకారం, అంతర్జాతీయ సమన్వయం అత్యవసరమని రూడీ చేసింది.

**బాధితులకు అండగా నిలిస్తేనే..**

15ఏళ్ల బాలిక చేసిన ధైర్యానికి పోలీసులు అండగా నిలిచారు. ఇలా మోసపోయిన బాలికలకు సమాజం కూడా భరోసా ఇచ్చినప్పుడు మానవ అక్రమ రవాణా ముఠాల నుంచి బయటపడతారు. బాలికల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే హ్యూమన్ ట్రాఫికింగ్ ను నిర్మూలించవచ్చు.

# ఆసియా కప్‌కు పాకిస్తాన్ జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లామాబాద్: ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ తమ జట్టును ప్రకటించింది. మొత్తం 16 మందితో కూడిన స్క్వాడ్?ను అనౌన్స్ చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. స్టార్ ప్లేయర్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్?లకు ఊహించని షాక్ ఇచ్చింది. ఈ ఇద్దరిని ఆసియా కప్ కోసం ఎంపిక చేయకుండా మొండిచేయి చూపించింది. తద్వారా పాకిస్థాన్ క్రికెట్లో గ్రేట్ ప్లేయర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన బాబర్ అజామ్ 8 సంవత్సరాల తర్వాత తొలిసారి జట్టుకు దూరమయ్యాడు. పాక్ స్టార్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్?కు కూడా ఆసియా కప్ జట్టు నుంచి ఉద్వాసన పలికింది పీసీబీ. గతకొంత కాలంగా ఫామ్?లేమితో ఇబ్బంది పడుతుండటంతోనే ఈ ఇద్దరూ సీనియర్లను పక్కకు పెట్టినట్లు పీసీబీ స్పష్టం చేసింది. యంగ్ ప్లేయర్ సల్మాన్ అలీ అఘాకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ, ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. కాగా.. 2025, సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు దుబాయ్, అబుదాబి వేదికగా ఆసియా కప్ 2025 ఎడిషన్ జరగనుంది. ఈ సారి టీ20 ఫార్మాట్?లో జరగనున్న ఆసియా కప్?లోపాకిస్తాన్, ఇండియా, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ ఏలో తలపడనున్నాయి. ఈ టోర్నీలో పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న ఒమన్‌తో ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు పాకిస్థాన్, భారత్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్సే కాకుండా యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్నారు. అయితే, ఆసియా కప్?లో భారత్ పాక్ ఆడనున్న మ్యాచ్?పై సంధిగ్ధం నెలకొంది. ఇటీవల భారత్ పాకిస్థాన్ మధ్య చోటు చేసుకున్న సైనిక ఘర్షణల వల్ల భారత్ ఈ మ్యాచును బైకాట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే మాత్రం క్రికెట్ ప్రియులకు తీవ్ర నిరాశ అనే చెప్పవచ్చు.

ఆసియా కప్ 2025 పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ అఘా (కెప్టెన్),
అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ , ఫఖర్ జమాన్ , హారీస్ రవూఫ్, హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ వసీమ్ జూనియర్ [printed: వపెర్జ్], మొహమ్మద్ వాపెర్జ్ (వికెట్, మొహమ్మద్ వాపెర్జ్), సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

# బుమ్రా, షమీల వారసుల వేట... 22 మంది కుర్రాళ్లకు బీసీసీఐ ప్రత్యేక శిక్షణ!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలకు వారసులుగా నిలిచే తర్వాతి తరం ఫాస్ట్ బౌలర్లను సిద్ధం చేసేందుకు బీసీసీఐ నడుం బిగించింది. ఈ దిశగా కీలక అడుగు వేస్తూ, దేశవాళీ సీజన్ ప్రారంభానికి ముందు యువ పేసర్ల కోసం బెంగళూరులో ఒక ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది.ఢబెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) వేదికగా జరిగిన ఈ ఫాస్ట్ బౌలింగ్ డెవలప్‌మెంట్ క్యాంపులో మొత్తం 22 మంది బౌలర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రత్యేకంగా గుర్తించిన 14 మంది పేసర్లతో పాటు, అండర్-19 జట్టుకు చెందిన 8 మంది యువ ఆటగాళ్లు ఉన్నారు. జాతీయ క్రికెట్ అకాడమీ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలే మార్గదర్శకత్వంలో ఈ శిబిరం జరిగింది. బౌలర్ల ఫిట్‌నెస్‌ను అంచనా వేయడంతో పాటు, వారి నైపుణ్యాలు, వ్యూహాత్మక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు బీసీసీఐ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొంది.
ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో టెస్టు అరంగేట్రం చేసిన అన్షుల్ కాంబోజ్‌తో పాటు, ఐపీఎల్‌లో సత్తా చాటిన హర్షిత్ రాణా ఈ శిబిరంలో కఠోర సాధన చేస్తూ కనిపించారు. వీరితో పాటు సిమర్‌జీత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, సూర్యాంశ్ షెడ్గే వంటి పలువురు యువ ఆటగాళ్లు ఈ క్యాంపులో పాల్గొన్నారు. ఆసక్తికరంగా, శ్రేయస్ అయ్యర్, సుయాశ్ శర్మ కూడా సీఓఈలో ఫిట్‌నెస్ పరీక్షల కోసం హాజరయ్యారు. విజయ్‌కుమార్ వైశాఖ్, ఖలీల్ అహ్మద్, యశ్ ఠాకూర్, రాజ్ బావా కూడా ఈ క్యాంపులో భాగమైనట్లు సమాచారం. ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీతో దేశవాళీ 2025/26 సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్లలో సీనియర్ బౌలర్లపై భారం తగ్గించేలా బలమైన పేస్ దళాన్ని తయారు చేయడమే లక్ష్యంగా బీసీసీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

# డెవాల్డ్ బ్రెవిస్ వివాదంపై ఎట్టకేలకు మౌనం వీడిన అశ్విన్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వెటరన్ స్పిన్నర్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇటీవల క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారాన్నే రేపాయి. ఐపీఎల్ 2025 సీజన్‌కు గాను దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌ను సీఎస్‌కే తీసుకోవడంపై ఆయన చేసిన కామెంట్స్ వివాదాస్పదం కావడంతో, అశ్విన్ స్వయంగా దీనిపై వివరణ ఇచ్చాడు. గాయపడిన ఆటగాడి స్థానంలో బ్రెవిస్‌ను జట్టులోకి తీసుకునేందుకు సీఎస్‌కే 'కొంచెం అదనంగా' చెల్లించి ఉండొచ్చని అశ్విన్ తన యూట్యూబ్ చానెల్‌లో వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీయడంతో, ఆయన మరో వీడియోలో దీనిపై స్పష్టతనిచ్చాడు. "ఈ రోజుల్లో నిజాలు చెప్పినా వాటికి వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ఆటగాడిది గానీ, ఫ్రాంచైజీది గానీ ఎలాంటి తప్పు లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. "ఏదైనా ఫ్రాంచైజీకి ఓ ఆటగాడు అవసరమైతే, వారు ఆటగాడితో లేదా అతని ఏజెంట్‌తో మాట్లాడి బీసీసీఐకి తెలియజేస్తారు. ఐపీఎల్ పాలకమండలి ఆమోదం తెలిపిన తర్వాతే ఆటగాడు జట్టులోకి వస్తాడు. ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగి ఉంటే, ఐపీఎల్ అసలు అనుమతి ఇచ్చేదే కాదు" అని ఆయన వివరించాడు.
గతంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కూడా విధ్వంసకర ఆటగాడు క్రిస్ గేల్‌ను ఇలాగే రీప్లేస్‌మెంట్‌గా తీసుకుందని, ఆ తర్వాత అతడు సూపర్ స్టార్ అయ్యాడని అశ్విన్ గుర్తుచేశాడు. "గాయపడిన ఆటగాళ్ల స్థానంలో కొత్తవారిని తీసుకోవడం ఐపీఎల్‌లో సాధారణమే. నా అసలు ఉద్దేశం బ్రెవిస్ ఎంత అద్భుతంగా ఆడుతున్నాడో చెప్పడమే కానీ, వివాదం సృష్టించడం కాదు" అని తెలిపాడు. ఈ రోజుల్లో పూర్తి వీడియోలు చూడకుండా చిన్న చిన్న క్లిప్పులు, హెడ్‌లైన్లు చూసి తప్పుడు అభిప్రాయాలకు వస్తున్నారని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు. "డెవాల్డ్ బ్రెవిస్ ఒక అద్భుతమైన ఆటగాడు. అతడి రూపంలో చెన్నైకి ఒక బంగారం దొరికింది. అతడిని ఎంపిక చేసిన వారి నిర్ణయం చాలా సరైనది" అని ప్రశంసించాడు.ం

# ఆ నటికి థర్డ్ క్లాస్ లోనే ఉప్పెనొచ్చిపోయింది!

మోనికా వైబ్‌లో కృతి శెట్టి



నిధి అగర్వాల్ ఎర్రటి చీరలో మెరిసి పోయింది



క్రష్ లేని హీరోయిన్ ఉండదు. స్టార్ హీరోలపై నవతరం భామల క్రష్ ఎప్పటికప్పుడు రివీల్ చేస్తూనే ఉంటా రు. సినిమాల్లోకి రాకముందే? స్కూల్.... కాలేజ్...జాబ్ చేస్తోన్న సమయంలోనూ భామా మణుల క్రష్ విష యాలు ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత హీరోలపై క్రష్‌ని అంతే ఓపెన్ అవుతుంటారు. తాజాగా కృతిశెట్టి క్రష్ గురించి రివీల్ చేసింది. బేబమ్మకు ఏ హీరోపై క్రష్ లేదు కానీ ..స్కూల్లో ఉన్న సమయంలో స్నేహితుడి స్నేహితుడిపై మాత్రం క్రష్ ఉండేదని తెలిపింది.

**క్రష్ లేని హీరోయిన్:**

స్కూల్ అంటే హైస్కూల్ కూడా కాదు. ఎలిమెంట్రీ స్కూల్ క్రష్ ఇది. మూడవ తరగతి చదువుతోన్న సమ యంలో ఉన్న క్రష్ ఇది. తొలిసారి అబ్బాయిపై క్రష్ అన్నది ఉప్పొనొచ్చినట్లు వచ్చి పోయిందని తెలిపింది. ఆ తర్వాత ఎవరి మీద ఎలాంటి క్రష్ లేదని తెలిపింది. స్కూల్..కాలేజ్..సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా? అంటే ఛాన్సే లేదని తేల్చేసింది. అంటే బేబమ్మకు ఏ హీరోపైనా క్రష్ లేదని క్లియర్ చెప్పినట్లు. ఇక ఈ కన్నడిగి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.

**అంచనాలు తారుమారు:**

టాలీవుడ్ కి తారా జువ్వలా దూసుకొచ్చినా? కెరీర్ ని మాత్రం సక్సస్ ఫుల్ గా కొనసాగించ లేకపోయింది. %-%ఉప్పెన%-% తో మెరిసినా ఆసక్సెస్ ని సరిగ్గా ట్రాక్ ఎక్కించలేకపోయింది. అవకాశాలొచ్చినా? అమ్మడికి సక్సస్ రూపంలో అదృష్టం కలిసి రాలేదు. కృతి అందం..అభినయానికి పెద్ద స్టార్ అవుతుందనుకున్న వారి అంచనాలు తల్లకిందులయ్యాయి. ప్రస్తుతం కృతి కోలీవుడ్ లో కెరీర్ ని నెట్టికొస్తుంది. అక్కడ మాత్రం మంచి అవకాశాలే అందుకుంటుంది. కార్తీ హీరోగా నటిస్తోన్న %-%వా వత్తైయార్%-% లో నటిస్తోంది.



**టాలీవుడ్ కి టచ్ లో:**

ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అలాగే నయనతార ప్రొడక్షన్ హౌపస్ లో తెరకెక్కుతోన్న 'లవ్ ఇన్సురెన్స్ కంపెనీ' లో నటిస్తోంది. ఇందులో ప్రదీప్ రంగనాథ్ హీరో. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ లో రిలీజ్ కానుందీ చిత్రం. అలాగే 'జెన్నీ' అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఈ రెండు సినిమాలపై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. సక్సస్ తో కోలీవుడ్ లో స్ట్రాంగ్ గా నిలబడాలని చూస్తోంది. అక్కడ విజయాలతో టాలీవుడ్ లోనూ కంబ్యాక్ అవ్వాలని చూస్తోంది. ఇక్కడ అవకాశాలు వదిలేయలేదు. పాత పరిచయాలతో కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com